తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలుగు-వెలుగు

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
97050 43131 | 8096660656



సంపుటి :03, సంచిక :35 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం జులై 30, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## కాలుష్య రహిత నగరంగా

# హైదరాబాద్

**25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు**

**పాతికేళ్ల అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలి**

**మెట్రో పనులను వేగవంతం చేయాలి**

**ఎంఏయూడి సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జులై 29(తెలుగు వెలుగు):** హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం మిగతాది 2లో...

## కాల్పుల విరమణలో మూడో దేశం

# జోక్యం లేదు



**ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ**

**ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం**

**సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి**

**కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు**

**ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం**

**సైన్యం స్థైర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు**

**హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు**

**ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం**

**న్యూఢిల్లీ,జులై 29(తెలుగు వెలుగు):**'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో రెండో రోజు చర్చలు వాడీవేడీగా సాగాయి. ప్రతిపక్షం సంధించిన ప్రశ్నలకు ప్రధాన పక్షమైన మోడీ బృందం దీటుగా బదులిచ్చింది. మంగళవారం జరిగిన చర్చలో ప్రధాని నరేంద్ర మోడీ సహా హెూం మత్రి అమిత్ షా ప్రతిపక్షాల అభ్యంతరాలను కొట్టిపారేశారు. సభ్యులందరి సమక్షంలో కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం లేదని మోడీ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిందని ప్రధాని మిగతా2లో...



# పదండి ప్రజల్లోకి..

## స్థానిక ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే: మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్,29(తెలుగు వెలుగు ):**'స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని..' ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు, మిగతాది 2లో...

## భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి

# ఊరట

**పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ**

**ఫిర్యాదుదారుకు కోర్టు నోటీసులు**



**న్యూఢిల్లీ,జులై 29(తెలుగు వెలుగు ):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీం కోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను మిగతాది 2లో...

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను

# ఆధునికరిస్తాం

**ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం**

**26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్**

**మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్**



**నాగార్జునసాగర్,జులై 29(తెలుగు వెలుగు ):** రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలా గే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల మిగతాది 2లో...

# కాళేశ్వరం నివేదిక సిద్ధం

**సీల్డ్ కవర్‌లో సిద్ధం చేసిన పిసి ఘోష్ కమిషన్**

**త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం**



**హైదరాబాద్,29(తెలుగు వెలుగు ):**కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వంకు ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది. 3 వేల పేజీలతో మొత్తం డాక్యుమెంట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టు ఒకటి లేదా రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి నివేదికను స్వీకరించి..ప్రభుత్వానికి మిగతాది 2లో...




## గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

**హైదరాబాద్, 29(తెలుగు వెలుగు ):**కేంద్ర ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి.పాండే నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతాది 2లో...

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని

# పోరాటాలు చేయాలి : కేసీఆర్



**హైదరాబాద్,జులై 29(తెలుగు వెలుగు ):** రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ మిగతాది 2లో...

## 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై

# తీవ్ర వ్యతిరేకత..



## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి : కేటీఆర్

**రాజన్న, జులై 29(తెలుగు వెలుగు ):** 20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టు కుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి. పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్ మిగతాది 2లో...

## యూరియాపై ప్రభుత్వం

# తప్పుడు లెక్కలు

**లెక్కకు మిక్కలిన యూరియా ఎక్కడుంది**

**ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి**

**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా**

**ఖమ్మం ఇక బిజెపి అడ్డా కాబతోంది**

**బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల**

**జిల్లా పర్యటనలో కార్యకర్తల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్**



**ఖమ్మం,జులై 29(తెలుగు వెలుగు ):** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేందప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. మిగతాది 2లో...

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కర మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.' దయచేసి దాడులు ఆపండి' అని పాక్ డీజీఎంఓ మన డీజీఎంఓను వేడుకోవడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని సభకు మోడీ వివరించారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత్ర లేదని ప్రధాని ధైర్యంగా చెప్పాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. మోడీకి దమ్ముంటే ట్రంప్ అబద్ధాలకోరు అని సభా వేదికగా చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత సవాల్‌ను స్వీకరించిన మోడీ తమకు యుద్ధం ఆపాలని ఏ దేశాధినేత చెప్పలేదని స్పష్టం చేశారు. అంతేకాదు ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనకు మూడు నాలుగు సార్లు కాల్ చేసి.. పాక్ భారీ దాడికి సిద్ధమవుతోందని హెచ్చరించారని మోదీ అంగీకరించారు. కానీ, తాను మాత్రం మేము పాక్‌కు దీటుగా బదులిస్తామని ఆయనతో చెప్పినట్టు ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. **ఆ పార్టీ కారణంగానే..** ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచం మద్దతు తమకు లభించిందని, కానీ కాంగ్రెస్ మద్దతు లభిచండం లేదని మోడీ అన్నారు. అంతేకాదు ఆ పార్టీ కారణంగానే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కోల్పోయామని ఆయన విమర్శించారు. పీఓకే ఒక్కటే కాదు సింధు జలాల ఒప్పందం కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, మాజీ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్‌కు డ్యాంలు కట్టుకునేందుకు డబ్బులు కూడా పంపారని మోడీ ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి వ్యవస్థను పటిష్టం చేశామని ప్రధాని సభికులకు తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి భారత్ మూడు విషయాల్ని చాలా స్పష్టంగా అర్థమయ్యేలా చేసిందని మోడీ అన్నారు. ఒకవేళ భారత్‌పై ఉగ్రదాడికి పాల్పడితే.. మేము మాదైన స్టయిల్లో.. సమయం చూసుకొని బదులిస్తాం. మా వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని పాక్ చేసే బ్లాక్ మెయిల్స్‌కు మేము వెరవం. ఇక మూడోది.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాన్ని.. ఉగ్రవాదులను మేము వేర్వేరుగా చూడము అని మోదీ పేర్కొన్నారు.

# పదండి ప్రజల్లోకి..

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులూ హాజరయ్యారు. అయితే ఆమె జిల్లాల వారీగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు పిసిసి అధ్యక్షుడుఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు.

# గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఆఫీసు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించిన నేపథ్యంలో ప్రస్తుతం కొత్త ఛైర్మన్ ను నియమించడం పట్ల ఆసక్తి నెలకొంది. గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2014 సెక్షన్ 85 కింద మే 28 ఏర్పాటు చేశారు. ఈ బోర్డు కేంద్ర జలశక్తి అధీనంలో పని చేస్తుంది. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వాటాల నిర్వహణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారంపై ఇది పనిచేస్తుంది. కాగా ప్రస్తుతం బోర్డు చైర్మన్ గా ఏకే ప్రధాన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా కేంద్ర జలశక్తి శాఖ బి.పి.పాండేను కొత్త చైర్మన్ గా నియమించింది. తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంపై కొత్త చైర్మన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

# 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని మభ్యపెట్టారు. రిజర్వేషన్ల కోసం ఢిల్లీ పోయి ధర్నా చేస్తామంటున్నారు.. కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తామంటున్నారు. సీఎం చేతిలో ఉన్న పనులు చేయడం లేదు. రేవంత్ రెడ్డిని తిడితే.. బండి సంజయ్‌కి ఏం నొప్పి. తెలంగాణలో గులాబీ జెండా లేకుండా చేయాలి గోదావరి నీళ్లు ఆంధ్రకు వదిలేయాలి.. అనేది బండి సంజయ్, రేవంత్ రెడ్డి గూడుపుటాని. కేసీఆర్ ఉంటే నీళ్లు, నిధులు ఎవరికి పోనియ్యడనే దురుద్దేశ్యంతో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. కులం,మతం ముసుగులో మళ్ళీ మోసపోవద్దు. మహిళలకు 2500లు అన్నాడు హామీ ఏమైంది ఒక్కో మహిళకు రేవంత్ రెడ్డి 50వేలు బాకీ ఉన్నాడు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. సీఎం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఢిల్లీ పోయి రేవంత్ రెడ్డి పీకిందేమి లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఫాల్తూ మాటలు మాట్లాడుతున్నారు. సీఎం తిట్టుడు బంద్ చేస్తే నేను తిట్టుడు బంద్ చేస్తా. సీఎం దిక్కుమాలిన పనులు చేస్తున్నాడు. ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కడితే మళ్లీ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కార్యకర్తలు బేషజాలకు వెళ్లొద్దు అని కేటీఆర్ సూచించారు.

# భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది. పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ .. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు- ఆయన తరఫు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

# రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు. తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు. మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు, అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

# కాళేశ్వరం నివేదిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటి ఆధారాలతో భారీ నివేదికను సిద్ధం చేశారు. కమిషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నిధులు విడుదల చేసినట్లు- పీసీ ఘోష్ కమిషన్ గుర్తించింది. విచారణ సందర్భంగా ఐఏఎస్ అధికారులు చెప్పిన అంశాలపై ప్రత్యేక ప్రస్తావన చేసింది. ఐఏఎస్, ఇంజనీర్లకు సమన్వయ లోపం ఉన్నట్లు- కమిషన్ గుర్తించింది. నాటి ప్రభుత్వ పెద్దలు నేరుగా క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు చేయడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా పోయింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదు. పూర్తిస్థాయి అనుమతులు లేకుండానే డిజైన్ల మార్పు చేసినట్లు- గుర్తించారు. డీపీఆర్ మార్పులు, మొదట్లో చెప్పిన డీపీఆర్, తర్వాత డీపీఆర్లో మార్పులు, నిధుల సేకరణ ఎలా జరిగిందో వివరించే అవకాశం ఉంది. హైలెవల్ కమిటీ- అనుమతి లేకుండానే బడ్జెట్ రిలీజ్ గుర్తించింది. మూడు బ్యారేజీలకు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలను వేరువేరుగా పొందుపర్చింది. అధికారుల తప్పిందం అంశాలపై లీగల్ అంశాలతో సిఫార్సు చేసింది. బహిరంగ విచారణ సందర్భంగా సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో అంశాలను చేర్చింది. గతేడాది జూన్ నుంచి జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రత్యక్ష విచారణ చేపట్టింది. వందల అఫిడవిట్లు-, బహిరంగ విచారణలు, ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికలు, విజిలెన్స్, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గత ప్రభుత్వం ఆమోదించిన మంత్రి మండలి మినిట్స్, ప్రభుత్వం సమర్పించిన వేల పేజీల సమాచారాన్ని కమిషన్ పూర్తిగా పరిశీలించింది. అన్నింటి నుంచి కీలక ఆధారాలను కమిషన్ సేకరించింది. మూడు బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటికి సంబంధించిన ఆధారాలతో నివేదికను సిద్ధం చేసిందని తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లు కమిషన్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.


# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు.సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. 'మొన్న బండి సంజయ్ చెప్పాడు.. ఇది బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

# మానవత్వం చాటుకున్న రాహుల్

**న్యూఢిల్లీ, జులై 29(తెలుగు వెలుగు ):** కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 22 మంది పిల్లలను దత్తత తీసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. దాడిలో 26 మంది టూరిస్టులు చనిపోయారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

బుధవారం,
30 జులై 2025



## రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### - బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,దేవేందర్ యాదవ్






కొత్తూరు మండల నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ తండ్రి ఇటీవల కాలంలో మరణించిన కారణంగా కోళ్లపడకల్ గ్రామం లోని వారి నివాసం వెళ్లి ఆంజనేయులు గౌడ్ ని పరామర్శించి మనోధైర్యాని కల్పించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్. దేవేందర్ యాదవ్.వారితో పాటు కౌన్సిలర్స్ మాదారం నర్సిములు గౌడ్,గోపాల్ గౌడ్ యువ నాయకులు శివాచారి, నరేందర్ రెడ్డి,శ్రీను గౌడ్,సాగర్ అంజి, పరామర్శించారు..

## షాద్ నగర్ శ్రీనగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు

### - భక్తిశ్రద్ధలతో మహిళలు పాలు పోసి నాగులకు ప్రత్యేక పూజలు





నాగుల పంచమి పురస్కరించుకొని షాద్ నగర్ శ్రీనగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని నాగుల విగ్రహాలకు పాలు పోసి పూజలు చేశారు. మొదటగా దేవాలయ అర్చకులు రాధాకృష్ణ రావు హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగులకు పాలు పోసి, పూలతో అలంకరించి పూర్ణ ఆరాధనలు చేశారు. "మమ్ము చల్లగా చూసి మా కోర్కెలు తీర్చమ్మ" అంటూ భక్తులు నామస్మరణతో వేడుకుంటూ తమ అభీష్టాలను మనసులో ఉంచుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు స్థానిక మాజీ కౌన్సిలర్ శ్రీమతి ప్రేమలత యుగంధర్ ముందస్తు ఏర్పాట్లను భక్తులతో కలిసి సమర్థవంతంగా నిర్వహించారు. వారికి భక్తులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఒగ్గు కృష్ణయ్యకి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శ

ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ తండ్రి ఒగ్గు కృష్ణయ్యని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు. ఈ సందర్భంగా కృషయ్య గారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, మాజీ కౌన్సిలర్ కానుగు ఆనంతయ్య, కొండి యాదయ్య తదితరులు ఉన్నారు.



## చినబుజ్జి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు సంతాపం



**అనపర్తి, జూలై 29:** అనపర్తి శివారు కొత్తూరు కి చెందిన వైసిపి నేత సత్తి సత్తిరెడ్డి (చినబుజ్జి)(49) మంగళవారం తెల్లవారుజామున గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. చినబుజ్జి కి భార్య,ఒక కుమారుడు,తల్లి లక్ష్మి, తండ్రి సత్తి గంగిరెడ్డి, సోదరుడు గోవిందరెడ్డి (పెదబుజ్జి) ఉన్నారు.చిన బుజ్జి ఆకస్మిక మృతి పార్టీ కి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.గ్రామ అభివృద్ధిలో తనదైన పాత్ర నిర్వహించారని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు.బుజ్జి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సత్తి తమ ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, వైఎస్ఆర్సిపి అనపర్తి మండల అధ్యక్షులు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి ఎస్ఐ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, అనపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ త్రిసభ్య కమిటీ చైర్మన్ కర్రి రామారెడ్డి(రామన్నతాత), మాజీ సర్పంచ్ మేడపాటి గంగిరెడ్డి (పొలమూరు),ఉప సర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి (కుతుకులూరు), కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, సత్తి కాటవ రెడ్డి, తెలుగు-వెలుగు తూ.గో.జిల్లా బ్యూరో సత్తి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆంగ్ల భాష సమావేశ సబ్జెక్టు ఎక్స్పెర్ట్‌గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి





**సదాశివపేట జులై 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సదాశివపేట తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి కిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంగ్ల భాష సమావేశంలో సబ్జెక్టు ఎక్స్పెర్ట్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి నియమితులైనారు ఈ సమావేశంలో రాబోయే 2040 నాటికి ఆంగ్ల సబ్జెక్టులో తీసుకోవలసిన చర్యలు సిలబస్ ఎట్లా ఉండాలి అనేదానిపై సమావేశంలో చర్చించారు ఉన్నత విద్యా మండలి చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఈ పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ యొక్క ప్రాధాన్యత రోజుకు పెరుగుతుందని దానికి అనుకూలంగా విద్యావ్యవస్థలో ఆంగ్ల సబ్జెక్టులో కొన్ని మార్పులు తీసుకురావడానికి ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు 2025 26 విద్యా సంవత్సరం నుండి ఆంగ్ల సబ్జెక్టులో సమకాలిన మార్పులు తీసుకురావవాటానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేదాన్ని చర్చించారు ఈ ఆంగ్ల సబ్జెక్టు సబ్జెక్టు ఎక్స్పెర్ట్ గా నియమితులైన ప్రొఫెసర్ బంగ్లా భారతి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నియమించిన ఆంగ్లభాష కమిటీలో నన్ను ఒక మెంబెర్ గా తీసుకోవటం సంతోషంగా ఉందని చెబుతూ మారుతున్న కాలానికి పోటీ ప్రపంచానికి విద్యార్థి విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడే విధముగా మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు వారికి కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేసినారు

## వీడు దర్జా దొంగ..!

- ఆమ్లెట్ వేసుకొని మరి..
- ఏమి దొరకక పోయే సరికి డిఫరెంట్ స్టైల్ లో బట్టలు కాల్చేశాడు





దొంగలు రకరకాలుగా ఉంటారు బందిపోట్లు గజ దొంగలు డాకులు చెడ్డి దొంగలు బనియన్ దొంగలు ముసుగు దొంగలు అని సమాజంలో అమాయకులను పేదలను ఉన్నోళ్లను లేనోళ్లను అందరిని దోచుకుంటారు. కానీ ఒక్కొక్కడి దొంగతనానికి ఒక్క లెక్క ఉంటది.. అన్నట్టు డిఫరెంట్ స్టైల్స్ లో స్పందిస్తూ ఉంటారు. **దర్జాగా ఇంట్లోకి వచ్చి గుడ్లు కనిపించేసరికి ఆమ్లెట్ వేసుకొని మరి ఆరగించాడు ఓ దర్జా దొంగ.** చివరాఖరికి తన దొంగతనానికి ఇంట్లో వాళ్ళు ఏమీ పెట్టలేదు అన్నట్టు మండిందో ఏమో ఇంట్లో ఉన్న దుస్తులని కాల్చేశాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన వివరాలలోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో బోడంపాటి తిరుపతి గౌడ్ ఇంట్లో పై పోర్షన్ లో అద్దెకు ఉండే ఆంజనేయులు అనే ఓ పాత్రికేయుడు కుటుంబం ఇంటికి గత మూడు రోజులుగా తాళం వేసి ఉండగా, ఇది గమనించిన దుండగుడు పక్క ఇంటి పై నుండి తిరుపతి గౌడ్ ఇంటి పై పోర్షన్ లోకి చేరుకొని తాళం పగలగొట్టి దొంగతనానికి యత్నించాడు. ఇంట్లోకి దూరిన దొంగ నింపాదిగా ఆమ్లెట్ వేసుకుని తిని, ఇంట్లో ఉన్న బట్టలన్నీ ఒక దెగ్గర వేసి నిప్పంటించాడు. ఇంటి ముందు కెమెరాలు గమనించిన దుండగుడు వెనకవైపు నుండి మరో ఇంటి పైకి ఎక్కి ఈ ఇంట్లోని పై అంతస్తులోకి చేరుకున్నట్లు తెలుస్తుంది..ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. షాద్ నగర్ పట్టణంలో తరచూ జరుగుతున్న దొంగతనాల వ్యవహారంలో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని కోరుకుంటున్నారు..

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు

- ఆగస్టు 13 వరకు అవకాశం




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభమైన షాద్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కమల మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరికలకు అవగాహన ఉంటుందని తెలిపారు. ఇంటర్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్ ఉత్తీర్ణులు అయినవారు ఓపెన్ డిగ్రీలో చేరవచ్చు అన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. పూర్తి వివరాలకు షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించగలరని వారు సూచించారు.

## జహీరాబాద్‌లో పోచమ్మ, బాలమ్మ విగ్రహ ప్రతిష్ట




**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 29:** జహీరాబాద్ పట్టణం వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పోచమ్మ, బాలమ్మ విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా వచ్చే నెల 1,2,3 తేదీలలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది. వచ్చే నెల 1 వ తేదీన స్వస్తి, పుణ్యావచన, నాంది,నవగ్రహ పూజతో పాటు పోచమ్మ, బాలమ్మ యంత్రం విగ్రహ ధాన్యాది వాసం, 2వ తేదీన బాలమ్మ, పోచమ్మ దేవతల పూజ, చండి హెూమం, జలాదివాసం 3వ తేదిన సయ్యాది పుష్పవాసం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉంటాయని వివరించారు. ఉత్సవాల చివరి రోజు హౌసింగ్ బోర్డు కాలనీ, వెంకటరమణ కాలనీ లోని ప్రతి ఇంటినుండి బోనం సమర్పించాల్సిందిగా విజ్ఞాపించింది. ఈ బోనం సమర్పించే కార్యక్రమం హౌసింగ్ బోర్డు కాలనీ హనుమాన్ మందిర్ నుండి ప్రారంభం అవుతుందని వివరించింది. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు ఝరాసంగం మండలం బర్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి శ్రీ అవధూత గిరి మహారాజ్,న్యాల్కల్ మండలం ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ దేవగిరి మహారాజ్,మల్లన్న గట్టు ఆశ్రమం పీఠాధిపతి శ్రీ బసవలింగ అవధూత మహారాజ్, మొగుడంపల్లి మండలం ధనసిరి హిరేమట్ ఆశ్రమ 108 పీఠాధిపతి శ్రీ వీరేశ్వర్ శివాచర్య మహారాజ్,న్యాల్కల్ మండలం న్యామతబాద్ ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శివానందగిరి మహారాజ్ ల సమక్షంలో జరుగుతాయని వివరించింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరడం జరిగింది.

## నల్లవల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

- ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, ఆంజనేయులు, సత్యనారాయణ, మధు, చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సారథి, జయపాల్ రెడ్డి,మల్లేష్, సాయి యాదవ్,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితోనే సీఎస్కేకు మంచి రోజులు..

- సీఎస్కే, ప్యారడైజ్ కాలనీ మెయిన్ రోడ్డుకు మహర్దశ
- సీఎస్కే అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



ఎమ్మెల్యే కృషితోనే సీఎస్కేకు మంచి రోజులు వచ్చాయని షాద్ నగర్ సీఎస్కే గ్రీన్ విలాస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డు పరిధిలో గల సీఎస్కే పారడైస్ కాలనీ మెయిన్ రోడ్డు సిసి రోడ్డు పనులను ప్రారంభించడం పట్ల ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా పరంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు పనులను అసోసియేషన్ సభ్యులు తదితర స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్డును పరిశీలించిన వారిలో జనరల్ సెక్రెటరీ సోమశేఖర్, శ్రావణ్ శ్రీనివాసరావు సత్యనారాయణ రెడ్డి సుధాకర్ రెడ్డి బాలకృష్ణ శ్రీనివాస్ వేణు గోపాల్ కృష్ణ రమేష్ గౌడ్ అక్రమ భాయ్ సుల్తాన్ చల్మారెడ్డి సంబి రెడ్డి, బ్రహ్మారెడ్డి, నరసింహారెడ్డి, కాజా జహీరుద్దీన్, అబ్దుల్ రబ్బాని, మురళి కృష్ణ, సుబ్రమణ్యం, రామ్ మూర్తి తదితరులు రోడ్డు పనులను పరిశీలించారు.అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు కోట్ల నిధులతో ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో వెంటనే పనులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సీఎస్కే అదేవిధంగా ఇతర కాలనీల విషయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవ చూపుతూ అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే చేపట్టడం శుభసూచకమని ఆమె పేర్కొన్నారు. ఎంతోకాలంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూస్తు న్నారని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎట్టకేలకు ఎమ్మెల్యే శంకర్ చొరవతో మౌలిక సదుపాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టు కారు ధ్వంసం కేసులో నిందితులను గుర్తించండి

**● తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్**

**● షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న షాద్ నగర్ జర్నలిస్టులు**

**● తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేసిన ఎసిపి లక్ష్మీనారాయణ**



షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కేపీ) కారును అర్ధరాత్రి ధ్వంసం చేసిన కేసులో నిందితులను గుర్తించాలని మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణను కోరారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఎసిపిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కేపీ కారు ధ్వంసం ఘటనపై రోజురోజుకు ఆయా రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విచారణ త్వరగా సజావుగా చేపట్టి నిందితులను గుర్తించాలని ఎసిపి దృష్టికి తెచ్చారు. మీడియాపై పథకం ప్రకారం దాడులు నిర్వహించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఏసిపిని కోరారు. ఈ సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని కొంతమంది కేసు పక్కదారి పడుతుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అసలు వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దాడి ఎవరు చేశారు ఎందుకు చేశారు చట్ట ప్రకారంగా ప్రజలకు వివరించి ఈ సంఘటనకు బాదులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఏసీపిని కోరారు. జర్నలిస్ట్ కేపీపై జరిగిన దాడిని కొన్ని రాజకీయ పార్టీలు కూడా తమకు అనువుగా మలుసుకొని రాజకీయం చేయాలని కొందరు చూస్తున్నారని వాస్తవాలు వెలుగు చూస్తే ఈ కేసు లో బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

**విచారణ జరుగుతుంది.. న్యాయం చేస్తాం- ఎసిపి లక్ష్మీనారాయణ**

జర్నలిస్ట్ కేపీ కేసు విచారణలో ఉందని సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది అన్ని సాక్షాధారాలు సేకరిస్తున్నారని తప్పకుండా నిందితులను గుర్తిస్తామని ఏసిపి లక్ష్మీనారాయణ మీడియా ప్రతినిధులకు స్పష్టం చేశారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసు విచారణలో ఉందని వాస్తవాలు తెలుసుకుంటున్నామని పూర్తి సాక్షాదారాలతో ఈ కేసును పరిశోధించి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు మీడియాపై దాడులు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పోలీసులు చేపడుతున్న విచారణకు అందరు సహకరించాల్సిన అవసరం ఉందని లక్ష్మీనారాయణ తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్, లక్కాకుల రమేష్ కుమార్ మన్సూర్ అలీ ఖాన్ , నరసింహ రెడ్డి, మహా టీవీ మోయిజ్, ప్రైమ్ నైన్ ఆంజనేయులు, బిఆర్కె న్యూస్ చందు, మోయిజ్, ఇక్బాల్, కాలేద, ఆర్ టి వి సాయినాథ్ రెడ్డి, రాజ్ న్యూస్ రాకేష్, జ్యోతి మహేష్, పోలీస్ నిఘా కృష్ణ, ఎస్ బి బాలు, రవి, మల్లేష్, దర్శనం శంకర్, మేఘా శ్రీహరి, గిరిబాబు, బూర్గుల రమేష్ , జగన్, కలిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న నగర సంకీర్తన



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 29:** వచ్చే నెల 3వ తేదీన జహీరాబాద్ పట్టణం వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధి డాక్టర్ వినోద్ ప్రభు తెలిపారు. ఆరోజు ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే సంకీర్తన లో హరేకృష్ణ మహామంత్ర జపం, చైతన్య ప్రభు పాదుల వారి ప్రార్ధన, శ్రీకృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభు ద్వారా ప్రవచనం, శ్రీ నరసింహ హారతి ఇత్యాది కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివరించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో పోచమ్మ, బాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగనున్నందున భక్తులు సాంప్రదాయ వేశధారణలో రావాలని విజ్ఞప్తి చేశారు.

# చౌదరి గూడలో "ముసలం"




**● రెడ్ హిల్స్ బాధితుల పోరాటానికి కసరత్తు పాదయాత్రలు, ఆందోళనలు, వివిధ రూపాల్లో ఉద్యమాలకు శ్రీకారం ● సెటిల్మెంట్ చేసుకోండి.. పెద్ద తలకాయ హుకుం**

**● ఆయన గారిది ఈ నియోజకవర్గం పై.. ఏం పెత్తనమో స్థానిక నాయకులకే తెలియాలి**

**● వచ్చే ఎన్నికల్లో సదరు నాయకులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని తీర్మానం**






12 ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీ లేఅవుట్ ద్వారా వెంచర్ చేసి 157 ప్లాట్లను విక్రయించిన వ్యవహారంలో ఎంతో మంది నిరుపేదలు, రైతులు, తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్లాట్లను కొనుగోలు చేశారు. సరిగ్గా 12 ఏళ్ల తర్వాత ఇళ్ల స్థలాల హద్దులను ధ్వంసం చేసి దౌర్జన్యంతో రౌడీయిజం ప్రదర్శించి అలజడి సృష్టించిన సంఘటన గురించి ప్రజలకు గతంలో జరిగిన పరిణామాలు విధితమే. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండలం లాల్పహాడ్ చౌరస్తాలో ఏర్పాటైన రెడ్ హిల్స్ వెంచర్ వ్యవహారం కీలక మలుపు తిరుగుతోంది. చౌదరి గూడ మండలంలోని ముసలం పుట్టె విధంగా బాధితులు న్యాయం కోసం ముందడుగు వేయబోతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటి వరకే ప్లాట్లుకున్న బాధితులు ఎంతోమంది అనేక రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. అయినా బాధితులకు న్యాయం చేయకుండా కొందరు వేడుక చూస్తున్నారు. భూమికి సంబంధించిన వాస్తవాలు తెలిశాక కూడా కాలయావన చేస్తున్న అధికారులు ఓ వైపు, తన ఇంటి స్థలంలో బోరు వేసుకుందామంటే వెంటనే వాలిపోయే పోలీసులు మరోవైపు. ఇక రాజకీయ నాయకుల బెదిరింపులు, అదిరింపులు, సెటిల్మెంట్ల పేరిట రాజకీయాలు "సాగుతున్నాయి. గతంలో ఓ నాయకుడు రంగ ప్రవేశం చేసి ప్లాట్ కొనుగోలు చేసిన అమాయకుపై జులుం, జబర్దస్తీ, రౌడీయిజం ప్రదర్శించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి కూడా విధితమే. అయితే ఇంటిస్థలాల బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని కమ్మరి భూపాల్ చారి లాంటి వాళ్ళు అండగా నిలిచారు. ఇటీవల మరో అంశం తెరమీదకు వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తే బాధితులలో నేతృత్వం వహిస్తున్న ఓ వ్యక్తిని సదరు చౌదరిగూడ మండల నాయకుడు పిలిచి గతంలో కారులో కూర్చోబెట్టుకొని హెచ్చరిక చేసిన దాఖలాలు కూడా లేకపోలేదు. ఈ ఇండ్ల స్థలాల విషయంలో అన్న ఇన్వాల్వ్ అయ్యాడు.. ఇక ఈ ప్లాట్లు సెటిల్ చేసుకోవాలంటే ఎంతో కొంత చెప్పాలని బేరం కూడా ఆడిన డ్రామాలు ఉన్నాయి. ఇవన్నీ బాధితులను అగాథంలోకి తోశాయి.

**అసలు కథ కమామిషు** చౌదరిగూడ మండలం లాల్పహాడ్ చౌరస్తాలో కంకల్ రోడ్డుకు ఎడమవైపున గత 12 ఏళ్ల క్రితం 2013లో సర్వే నెం.86 లో రెడ్ హిల్స్ రియల్ వెంచర్ ను మహ్మద్ అబ్దుల్ హాజీ, కోనేరు శ్రీనివాస్, బంగారు వెంకటయ్య, కోనేరు బాలాజీ తదితరులు మొత్తం 5 ఎకరాల 24 గుంటల భూమిలో వెంచర్ ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వానికి నాలా అనుమతితో 775 గజాల స్థలాన్ని గ్రామ పంచాయతీకి కూడా రిజిస్ట్రేషన్ చేశారు. అన్ని ప్లాట్లు 120 గజాల చొప్పున 157ప్లాట్లు ఏర్పాటు చేసి వందకు పైగా ప్లాట్లను విక్రయించారు. 2013 తర్వాత అత్యధిక ప్లాట్లను వెంచర్ నిర్వాహకులు విక్రయించారు. చౌదరిగూడ చుట్టుపక్కల గ్రామాలైన ఇంద్రానగర్, గట్టుపల్లి, చౌదరిగూడ, రాపోల్, పద్మారం, జిల్లేడ్, తుమ్మలపల్లి, లచ్చంపేట. ఎల్కగూడెం, తుర్క ఎన్కెపల్లి, కంకల్, అంతారం తదితర గ్రామాలకు చెందిన ఎందరో రైతులు నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఇళ్ల స్థలాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేశారు. ఈ వెంచర్ వద్ద కొందరు విధ్వంసం సృష్టించడంతో వెలుగులోకి వచ్చాయి. ఇదిలా ఉండగా సర్వే నెంబర్ 86లో గల రెడ్ హిల్స్ వెంచర్లో 12 ఏళ్ల క్రితం ఏర్పాటైన వెంచర్ ప్లాట్ల హద్దు రాళ్లను డోజర్ యంత్రం ద్వారా తొలగించారు. భూమిని రాత్రికి రాత్రే చదును చేశారు. ఉమ్మడి మండల నాయకుడు నేతృత్వంలో మరి కొంతమంది పెద్ద యాదయ్య, సూరారం రాములు, సూరారం మల్లేష్, సూరారం నర్సింహులు, సూరారం చంద్రయ్య, సూరారం రవి, మరో 50 మంది వరకు రాత్రి సమయంలో అప్పట్లో వెంచర్లోకి ప్రవేశించి ప్లాట్ల సరిహద్దులను విధ్వంసం చేశారు. అదేవిధంగా సదరు పార్టీ నాయకుడు ప్లాటు కొనుగోలు చేసిన అమాయకులపై జులూం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియోలు కూడా వైరల్ అయిన సంఘటన విధితమే. అయితే ఈ ఘటనపై బాధితులు చౌదరిగూడ పోలీస్ స్టేషన్లో గతంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు చౌదరిగూడ ఎస్ఐ విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొంతమందిపై 329(3), 324(4) రెడ్ విత్ 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. భూమికి సంబంధించిన ఈ వివాదంలో రంగప్రవేశం చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, నిబంధనల ప్రకారం వీరివద్ద ఎలాంటి డాక్యుమెంట్ రికార్డు లేదని, కోర్టుకు వెళ్లినా కూడా ప్రయోజనం లభించదని. అందుకే దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు అప్పట్లో షాద్ నగర్ మీడియాకు తెలియజేశారు.

**అన్న చెప్పిండు సెటిల్ చేసుకోండి** మీడియా ఇన్వాల్వ్ కాగానే ఈ అంశాన్ని పక్కదోవ పట్టించి ఇళ్ల స్థలాలకు అనుమతులు ఇచ్చే పేరుతో రంగారెడ్డి జిల్లాలో అసలు డ్రామా మొదలైంది. ఇళ్లస్థలాలకు సంబంధించి వారికారి సదరు నాయకులతో సెటిల్మెంట్ చేసుకోవాలని అప్పటివరకు మేము ఏం చేయలేమని చెప్పారు. మరి అలాంటప్పుడు వెంచర్ చేసిన రోజుల్లో గ్రామపంచాయతీకి ఇచ్చిన రిజిస్ట్రేషన్ చేసిన భూమి ఎందుకు తీసుకున్నారు అధికారులకే తెలియాలి. ఎంతోమంది న్యాయం చేస్తామని ఓ పోలీసు ఉన్నతాధికారి ఈ అంశాల్లో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకున్నాడు. అదేవిధంగా మరో అధికారి, మరో ప్రభుత్వ సిబ్బంది కూడా వీళ్ల వద్ద న్యాయం చేస్తామని అన్ని క్లియర్గా చూసుకుంటామని అమాయకుల వద్ద డబ్బులు వసూలు చేశారు. బాధితులు చందాలు పోగు చేసి అందరికీ డబ్బులు ఇచ్చుకుంటూ వచ్చారు. కానీ ఏ అధికారి న్యాయం చేయలేదు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో నానుతున్న ఈ అంశంపై సదర్ వాధికారి ఎవరైతే ఇన్వాల్వ్ అయ్యారో వాళ్లకు కొంత డబ్బులు ముట్టజెప్పి ఈతతకం లేకుండా చూసుకోవాలని అప్పటిదాకా ఎవరు కాపాడలేరని ఇందులో పెద్ద తలకాయ ఇన్వాల్వ్ అయిందని ఆ బాస్ చెప్పిందే వేదం అని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సదరు పెద్ద తలకాయ ఈ నియోజకవర్గం కాదు ఏమి కాదు సర్కార్ లో ఓ పెద్ద మనిషికి బంధువు అయినంత మాత్రాన ఈ ఇలాఖలో వచ్చి అడ్డాబిటాయించి స్థానిక నేతలతో బేరం కుదుర్చుకోమని చెప్పడం దౌర్భాగ్యం. స్థానిక నేతలు ప్రతిపక్షాలు విపక్షాలు అధికార పార్టీ నాయకులు చేవలేని నాయకుల ఎవరో నాయకుడు ఇక్కడ ఇన్వాల్వ్ అయి మన స్థానికులను ఏడిపిస్తుంటే చూస్తూ కూర్చుంటారా...? బాధిత కుటుంబాలు 150కి పైగా ఉన్నాయి. వీళ్ళందరూ వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇందులో ఇన్వాల్వ్ అయి నాటకాలు వాడుతున్న వారి సంగతి చూపెడతామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఇందులో భాగంగానే ఇక పాదయాత్రలు ఆందోళనలు అనేక రకాల ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు కసరత్తులు మొదలుపెట్టినట్టు విశ్వసనీయ సమాచారం. అంతేకాదు వచ్చే స్థానిక ఎన్నికల్లో తమను సతాయిస్తున్న నాయకులకు వ్యతిరేకంగా ఆయా ప్రాంతాల్లో సొంతంగా వ్యతిరేక ప్రచారం నిర్వహించేందుకు కూడా వెనకాడబోమని తీర్మానించినట్లు సమాచారం..

# రైతులకు యూరియా ఎరువుల పంపిణీ

**● హాజరైన వ్యవసాయ అధికారులు**

**● ఆగ్రో రైతు సేవ కేంద్రం-2, షాద్ నగర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ.**

**● pacsలో 676 బస్తాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో 220 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడి**



**షాద్ నగర్, జూలై 29:** ఫరూఖ్‌నగర్ మండలంలో రైతులకు యూరియా ఎరువుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. షాద్‌నగర్‌లోని ఆదర్శ రైతు సేవా కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరై రైతులకు కూపన్‌లు జారీ చేయడం ద్వారా యూరియా పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... రైతులకు సకాలంలో ఎరువులను అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. pacsలో 676 బస్తాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో 220 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పంపిణీ కార్యక్రమం ద్వారా యూరియా కొరతను నివారించి, రైతులు తమ పంటలను సమృద్ధిగా పండించుకోవడానికి వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తమకు అవసరమైన యూరియా ఎరువులను పొందారు. వ్యవసాయ పనులకు యూరియా అత్యవసరం కావడంతో, ఈ పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతగానో తోడ్పడిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తేజ, ఆదర్శ రైతు సేవా కేంద్రం, పిఎసిఎస్ నిర్వాహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు కేజేఆర్ జయరామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ





బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు బిజెపి నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు (జూనియర్) కొత్వాల్ జయరాం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సు గా భావించి అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఆశ వర్కులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల కోసం పగలు రాత్రి తేడా లేకుండా ఎవరికి ఏ ఇబ్బంది కలిగి ఉన్న ఆశ వర్కర్లు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను చూడడం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే ఆశ వర్కర్లకు మా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషంగా భావిస్తున్నానని కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు.అలాగే బొల్లారంలోని చర్చి బస్తిలో ఉండే మనెమ్మ కుమారుడు రవి 30 సంవత్సరాలు లివర్ ప్రాబ్లం తో బాధపడుతున్న రవి తల్లి మన్నెమ్మ ఆనంద్ కృష్ణారెడ్డి గారికి వచ్చి నా కొడుకుకు లివర్ ప్రాబ్లం ఉంది సార్ నేను పెన్షన్ తోనే జీవనం సాగిస్తున్నాను నాకు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి తన ఇంటికి వెళ్లి మూడు నెలల సరిపోయే నిత్యవసర సరుకులు మరియు ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఇచ్చి బాధపడకమ్మా ఒక కొడుకులా నేను నీకు అండగా ఉంటాను ఏ అర్ధరాత్రి ఇబ్బంది కలిగిన వెంటనే నాకు ఫోన్ చేయమని చెప్పి రావడం జరిగింది. మన్నెమ్మ సంతోషంతో నువ్వు నీ పిల్లలు చల్లగా ఉండాలి బిడ్డ అని తన చల్లని చేతులతో ఆనంద్ కృష్ణారెడ్డిని మరియు వారి కుటుంబాన్ని దీవించడం జరిగింది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి 21వ మహా పాదయాత్రకు ఘన ప్రారంభం

**● శ్రీ గండమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేసి సన్మానించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్**






పటాన్‌చెరు మహాంకాళి దేవాలయం నుండి తిరుమల-తిరుపతి వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య దర్శనం కోసం శ్రీ సీసాల రాజు గారి ఆధ్వర్యంలో 21వ మహా పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా రామచంద్రాపురంలోని శ్రీ శ్రీ శ్రీ గండమ్మ తల్లి దేవాలయం వద్ద పాదయాత్ర బృందాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ఘనంగా సన్మానించారు.అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో సాగనున్న ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు...

## యూరియాకు బదులు నానో యూరియా వాడాలి

**● రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన**



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** పైపాటుగా యూరియా బదులు నానో యూరియా వాడాలని ఎడిఏ రవికుమారు పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా%-% నానో డిఎపిలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ నానో యూరియా నానో టెక్నాలజీ ఉపయోగించి ఉత్పత్తి చేస్తారని ఇవి చాలా చిన్నగా ఉంటాయన్నారు. యూరియాను సాధారణంగా నేలకు అందిస్తామని అయితే నానో యూరియా పంట ఆకులపై పిచికారీ చేస్తారన్నారు. యూరియాలో ఉన్న నత్రజనితో నష్టం జరుగుతుందని నీటితో కలిగిన నత్రజని వివిధ నీటి వనరుల్లో కలిసిపోయి భూగర్భజలాలు కాలుష్యమౌతాయన్నారు. వీటిని నివారించేందుకు వచ్చిందే నానో యూరియా అని దీనిని నిల్వ, రవాణా చేయడం సులభమన్నారు. కాలుష్యాన్ని అధికమించవచ్చని, సస్యరక్షణ మందులతో కలిపి వాడచ్చునని అన్నారు. అదే విధంగా పంట వేసిన 30రోజుల తర్వాత ఒకదఫా, 45రోజుల తర్వాత మరోమారు పిచికారీ చేయాలన్నారు. సూర్యరశ్మి తీవ్రత తక్కువగా ఉన్న ఉదయం లేదా సాయంత్రం వేళ నానో యూరియా పిచికారీ చేయాలని క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు, మండల వ్యవసాయ అదికారి పి శివ రామ ప్రసాద్, ఎఇఓ షాకీరాభాను, రవీంద్రరావు, సిఇఓ అరుణ, రైతులు పాల్గొన్నారు.



## 21వ మహా పాదయాత్రకు భక్తిశ్రద్ధలతో శుభారంభం

**● శ్రీ సీసాల రాజు గారి ఆధ్యాత్మిక నేతృత్వంలో, MDR ఫౌండేషన్ తరపున మాదిరి ప్రిథ్వీరాజ్ గారి సత్కారం**




పటాన్ చెరు మహంకాళి ఆలయం నుంచి తిరుమల శ్రీవారి దర్శనార్థం బయలుదేరిన 21వ మహా పాదయాత్ర మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది. గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక దీక్షతో ఈ పాదయాత్రను పర్యవేక్షిస్తున్న శ్రీ సీసాల రాజు గారు, ఈసారి కూడా భక్తబృందానికి మార్గ దర్శకుడిగా పయన మవుతున్నారు. ఈ యాత్ర కేవలం నడకయాత్ర కాదు – ఇది భక్తి, నిబద్ధత, ఆత్మాన్వేషణకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ పవిత్ర సందర్భంలో, MDR ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు గారు మరియు కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు స్వయంగా హాజరై, శ్రీ సీసాల రాజు గారిని మరియు భక్తబృందాన్ని శాలువాలతో సత్కరించారు. మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ యాత్ర నిర్విఘ్నంగా భక్తిశ్రద్ధలతో సాగాలని శ్రీవారిని ప్రార్థించారు.అనంతరం భక్తుల బృందం "హరిజపంతో" తిరుమల వైపు కాలినడకన పయనమైంది. ఈ యాత్రలో కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన భక్తుడు మాణిక్యం గారు కూడా పాల్గొన్నారు. ఆయనను ప్రిథ్వీరాజ్ గారు ప్రత్యేకంగా సత్కరించారు. ఈ 21వ మహా పాదయాత్ర ధర్మమార్గంలో, భక్తిసంభరాల మధ్య, స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తున్నాం

## తిరుమలకు వైభవంగా ప్రారంభమైన మహాపాదయాత్ర..

**● పటాన్చెరు పట్టణం నుండి తిరుమలకి సీసాల రాజు గారి ఆధ్వర్యంలో ప్రారంభమైన 21వ మహాపాదయాత్రలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్.. ● దైవచింతనతో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చెంతకు 20సార్లు పాదయాత్ర పూర్తిచేసి నేడు 21వ సారి ప్రారంభించడం గొప్ప విషయం : నీలం..**








మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు పట్టణం మహంకాళి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు సీసాల రాజు గారి ఆధ్వర్యంలో చేపట్టిన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన సీసాల రాజు గారిని మరియు వారి మిత్రబృందాన్ని ఘనంగా సత్కరించి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేయాలని ఆకాంక్షించి కాసేపు వారి వెంట నడిచారు, ప్రతి ఏడాది దైవచింతనతో చేపట్టే పాదయాత్ర మంచి పరిణామం అని నీలం మధు ముదిరాజ్ అన్నారు, స్వామివారి కృపాకటక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## రాజ్యాధికారమే లక్ష్యంగా బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీలంతా హాజరుకావాలి

**- పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**




రాజ్యాధికారమే లక్ష్యంగా... బడుగుల బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, బీసీ జాబితా నుంచి తొలగించిన 26o1 బీసీ కులాల గొంతుకను వినిపించడానికి.. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ గారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ సమావేశానికి బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బీసీల రాజ్యాధికారాన్ని ఎలా చేజిక్కించుకోవాలో చర్చించుకుని బీసీల సమేతంగా పోరాటం చేయాలని అన్నారు. బీసీల ఐక్యమత్యమే బీసీల రాజ్యాధికారం అన్నారు. బీసీలందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు.వేదిక: హొటల్ వైష్ణవి గ్రౌండ్, కళామందిర్ రోడ్డు, KPHB కాలనీ, కూకట్ పల్లి, హైదరాబాద్.తేదీ: జూలై 30, బుధవారం సాయంత్రం 6 గంటలకు.

## సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం ( సిఎంఆర్ఎఫ్) దరఖాస్తులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంబంధిత అధికారులకు అందజేశారు. మంగళవారం హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పలువురు పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సపొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీచేసుకున్న 125 దరఖాస్తులను హైదరాబాద్ సెక్రటిరియేట్‌లో సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జారె అదజేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**గొల్లపల్లి( తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన కసాడి బుచ్చయ్య తండ్రి గంగయ్య వయసు. 57 సంవత్సరాలు అను వ్యక్తి గత కొంతకాలంగా టి బి మరియు ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగిన నయం కాకపోయేసరికి త్రాగుడుకు బానిస అయ్యాడు తేదీ 20.7 2025 రోజున తన ఇంటిలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా అతడిని వైద్య చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తరలించారు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తేదీ 28 7 2025 రోజున మరణించినాడు. తన భార్య అయిన కసాడి పోచవ్వ ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది

## తాళం వేసిన ఇంటిలో దొంగతనం

**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన సురకాని అనిత భర్త మల్లేష్ అదే గ్రామంలో తను కట్టుకునే ఇందిరమ్మ ఇల్లు పని గురించి వెళ్లగా ఇంటిలో ఉన్న వాళ్ళ అమ్మ మధ్యాహ్నం 12 గంటల సమయంలో పొలం పనికి వెళ్లేటప్పుడు వారు ఉంటున్న ఇంటికి తాళం వేసి వెళ్ళింది. తిరిగి సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసేసరికి రెండు తాళాలు లేకుండా తలుపులు తెరిచి కలవు . తన ఇంటిలో ఉన్న బీరువానందు దాచుకున్న 1 లక్ష రూపాయలు ఎవరు గుర్తు తెలియని దొంగలు దొంగలించినారని, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా గొల్లపల్లి ఎస్సై ఏం కృష్ణ సాగర్ రెడ్డి దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది

## వృద్ధులకు భోజనాల పంపిణీ



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెన్నంశెట్టి కార్తికేయ జన్మదినోత్సవం పురస్కరించుకుని కుటుంబ సభ్యుల సహకారంతో భోజనాలు పంపిణీ చేశారు.మంగళవారం తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది.డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా “అన్నవరం” జన్మదిన వేడుక



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అనపర్తి నియోజకవర్గ ఐటిడిపి చాంపియన్ మేడపాటి సత్యనారాయణరెడ్డి (అన్నవరం) జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయం లో ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నవరం తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి,వెంకన్న బాబు, మామిడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 29:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బయలుదేరిన ఆలేరు సిపిఎం నాయకులు ఎం ఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, వడ్డేమాను బాలరాజు, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, గనగాని మల్లేశం, చెక్క పరశురాములు, చెన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్, బర్ల సిద్ధులు, గనగాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 29:**తెలంగాణ భవన్లో జరిగిన ప్రెస్ మీట్లో మాజీ మంత్రులు, తాజా మాజీ బిసి ప్రజా ప్రతినిధులతో పాటు హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్.

## పౌరసరఫరాల మంత్రికి వినతిపత్రం అందచేసిన ఆలేరు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ గౌరవ వేతనం కొరకై ఈ రోజు పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్యకి వినతి పత్రం అందజేసిన ఆలేరు మండలం రేషన్ డిలేర్స్ అసోసియేషన్.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి రేషన్ డీలర్ల కోరికను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు.

# ఘనంగా గరుఢ పంచమి వేడుకలు



● వేడుకలకు హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో వేడుకలు ● వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, బిజెపి నాయకులుఅందె బాబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు తదితరులు



**షాద్నగర్:** షాద్నగర్ పట్టణానికి ముఖద్వారంగా ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గరుఢ పంచమి ఉత్సవాన్ని మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు. ఏకశిలా విగ్రహం లోగా ఉన్న గరుఢ, హనుమాన్ విగ్రహాలకు అభిషేకం చేసి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సత్కరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను అందరి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు బాల్రాజ్గుప్తా, వెంకటసాయిశ్వర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గరుడ పంచమిసందర్భంగా దేవాలయంలో.ప్రత్యేక పూజలు నిర్వహించాన్న నేతలు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ,బీజేపీ నేతలు అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నేతలు చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వం,రఘు నాయక్, ప్రతాప్ రెడ్డి, సాయిఈశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, కుమార్ గౌడ్,రాం భూపాల్, జాంగారి రవి, మురళీమోహన్(అప్పి),రాజేందర్ రెడ్డి, రవి కుమార్,శ్రీనివాస్ యాదవ్, వాసు, పలబట్ల బలరాజ్, గజావాడ నర్సింలు, బండారి రమేష్, శంకర్, జగన్, యదయ్య, మల్లా రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కృష్ణ రెడ్డి, సందీప్ గౌడ్,రాజు మంగ అశోక్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, శేఖర్ గౌడ్ జయ ప్రకాశ్, కిషోర్ యాదవ్, దిలీప్, జగదీశ్, గంగమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు

● తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ ● రవాణా రంగ సంక్షేమం కోసం క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం సముచితమే ● అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయడంపై హర్షం

రవాణా శాఖకు సంబంధించి రాష్ట్రంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సముచితమని ఈ నిర్ణయం పై తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రవాణా రంగం అనేక సమస్యలతో సంక్షోభంలో నెట్టబడిందని తమ ప్రధాన సమస్య విషయంలో ఎంతోకాలంగా ఆయా ప్రభుత్వాలకు వినతి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకు ఎంతో సమస్యగా మిగిలిన అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ సమస్య ఇటకెలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తీరిందని దీనికోసం లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున డ్రైవర్ల తరపున ప్రత్యేక కృతజ్ఞతలను ఆయన తెలియజేశారు. రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 15 చెక్ పోస్టులు ఉన్నాయి. జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా వాటిని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించిందనీ ఇకపై సిబ్బందితో కాకుండా వాహన్, అడ్వా న్స్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ కొనసాగుతుందనీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామం అని తెలిపారు. తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఐఏఎస్ తోపాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గత నెల 26న కలిసి లిఖితపూర్వకంగా సమస్యలను వివరించడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర సరిహద్దులలో ఉన్న చెక్పోస్టుల విషయంలో దీనిపై చర్చించి వెంటనే వాటిని ఎత్తివేయడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చొరవ ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. లారీ యజమానుల తరపున కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు. గతంలో రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్ ల వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యమని సయ్యద్ సాదిక్ తెలిపారు. చెక్ పోస్టుల వద్ద కాలం వృధా కావడం, ట్రాఫిక్ సమస్య పెరగడం, లోడుకు కలిగే ఇబ్బందులు అనేకం ఉండేవని కొన్ని ప్రాంతాల్లో సరిహద్దుల్లో అధికారులతో డ్రైవర్లు వేధింపులకు కూడా గురయ్యా



వారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. వీటిని ఎత్తివేయడం ద్వారా ఎంతో ఊరట చెందుతామని సయ్యద్ సాదిక్ చెప్పుకోచ్చారు..

# సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి

● క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి ● నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి ● సరిపడా మందుల నిల్వలు ఉండాలి ● బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ ● జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్య సేవలను పరిశీలించి రోగులతో స్వయంగా మాట్లాడిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి... డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి





**మహబూబాబాద్ జులై 29:** తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ( ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా,మంగళవారం ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి.. పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు. మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు, గ్రామాలలో రెగ్యులర్గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ,గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని వర్షాకాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు ధ్రుష్టి పెట్టి పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం,
30 జులై 2025



# లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పురోగతులపై విద్యార్థి ఉపాధ్యాయుల వర్క్‌షాప్




**ప్రొద్దుటూరు జులై 29:-** మండల పరిధిలోని గోపవరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ సైన్స్ కళాశాలలో 42వ ఇండియన్ సొసైటీ ఆఫ్ అనిమల్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ స్థాపన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పురోగతులపై విద్యార్థి ఉపాధ్యాయుల వర్క్‌షాప్ ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ గెస్ట్ ఆఫ్ హానర్గా హాజరై, పశువుల ఉత్పత్తి రంగంలో ఉన్న అవకాశాలు, విద్యార్థులు తీసుకోవలసిన ఆచరణాత్మక దిశలపై ముఖ్యమైన సూచనలు చేశారు. వర్క్‌షాప్‌లో అధ్యాపకులు డాక్టర్ డి. ఇందిరా, డాక్టర్ జీవన, పి.జి విద్యార్థులు డాక్టర్ జాన్ సుధాకర్, డాక్టర్ వంశీ తమ విభాగాల అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థులకు లైవ్‌స్టాక్ రంగంలోని తాజా సాంకేతికత, శాస్త్రీయ అభివృద్ధులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ శిక్షణను పరిపుష్టం చేసుకున్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పశువుల ఉత్పత్తి మరియు నిర్వహణ రంగంలో విద్యార్థులకు శాస్త్రీయ దృష్టికోణం, పరిశోధనతో కూడిన దృక్పథం కలిగించడమే కాకుండా, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో వృత్తి పరమైన అభివృద్ధికి ప్రోత్సాహం కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

# ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలి: యంపీజే

**ప్రొద్దుటూరు జులై 29:-** ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా ఆత్మకూ రు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ డ్యూటీ నిమిత్తం శ్రీశైలంకు వెళ్లే క్రమంలో ఎప్పుడూ లేని విధంగా ఆలయ గేట్  సెక్యూరిటీ సిబ్బంది టోపి తీస్తే నే అనుమతి ఇస్తామని చెప్పడం జరిగింది. అందుకు అతను వ్యతిరేకించడంతో బండి ఆపాలని కానిస్టేబుల్ తెలిపారన్నా రు. ఈ వీడియో వైరల్ కావడంతో ఈ విషయం గురించి డిపో మేనేజర్ తో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపీజే) తరపున ఫోన్లో మాట్లాడటం జరిగిందని, ఆయన మరియు ఆర్టీసీ అధికారులు కూడా సీరియస్ గా ఈ విషయం గురించి ఆలయ ఈవోతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారన్నారు. మొత్తం అక్కడి సెక్యూరిటీలోని ఒక వ్యక్తి కావాలనే గందరగోళం చేస్తున్నాడని తెలిసిందన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని మతసామరస్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కాపాడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలనిఇలాంటి సంఘటనలు మళ్ళీ పున రావతం కాకుండా అతని పై చర్యలు తీసుకొని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.


# సర్గో సి యాక్టు తనిఖీలు చేసిన డిఎంహెచ్వో



**కడప జులై 29:-** కమిషనర్ ఆదేశాల ప్రకారం వైయస్సార్ కడప జిల్లాలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు పర్యవేక్షణలో ఏ ఆర్ టి/ సరోగసి యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న కేంద్రాలను కడప నగరమునందు లెవెల్ - 2 మూడు, లెవెల్-1 రెండు మరియు జమ్మలమడుగు డివిజన్లోని లెవెల్ - 2 రెండు, లెవెల్-1 ఒకటి మరియు ఒకటి ఏ.ఆర్.టి. బ్యాంకు లను ఏ.ఆర్.టి. టీం తనిఖీలు నిర్వహించి అక్కడ పనిచేసే సిబ్బందిని మరియు రికార్డులను తనిఖీ చేసి వారికి తగు చూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సెంటర్స్ నందు ఎటువంటి తప్పిదములు జరిగిన చట్ట ప్రకారము శిక్షార్హులని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు తెలిపారు. అదేవిధంగా కడప జిల్లాలోని స్త్రీ వ్యాధి నిపుణులు ఉన్న హాస్పిటల్ అన్నీ లో కూడా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ టీం నందు డాక్టర్ గీత జమ్మలమడుగు, డాక్టర్ రేఖా రావు గైనకాలజిస్ట్, డాక్టర్ భవ్య పెథాలజిస్ట్, రమణమ్మ డిప్యూటీ డెమో, కుమారి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మరియు పాలేశ్వరరావు మానిటరింగ్ కన్సల్టెంట్ పాల్గొన్నారు.

# సరోగసి యాక్ట్ రిజిస్టర్ కేంద్రాలలో తప్పిదాలు జరగరాదు

**ప్రొద్దుటూరు జులై 29:-** సరోగసి యాక్ట్ రిజిస్టర్ కేంద్రాలలో తప్పిదాలు జరగరాదని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీత సూచించారు. మంగళవారం కమిషనర్ ఆదేశాల ప్రకారం జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని ఏఆర్ టి/ సరోగసి యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేసారు. అనంతరం మాట్లాడుతు జమ్మలమడుగు డివిజన్ లోని ప్రొద్దుటూరు నందు లెవెల్ 2 రెండు మరియు ఒకటి ఏ ఆర్ టి బ్యాంకులను తనిఖీలు నిర్వహించి అక్కడ పనిచేసే సిబ్బందిని మరియు రికార్డులను తనిఖీ చేసి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సెంటర్స్ నందు ఎటువంటి తప్పిదాలు జరిగిన చట్ట ప్రకారము శిక్షార్హులని ఆదేశించారు. అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు ఉన్న హాస్పిటల్ అన్నీ ఏఆర్ టి లెవెల్ 1 రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు  డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిలో కర్బన శాతం తగ్గిపోతుంది



**చెన్నూరు జూలై 29:-** వరి సాగు చేస్తున్న రైతులు యూరియా టి ఏ పి రసాయన ఎరువులు వాడడం వలన భూమిలో కర్బన శాతం తగ్గిపోతున్నదని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలం ఉప్పర పల్లి నర్సారెడ్డిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారులు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడడం వలన భూమిలో కార్బన్ శాతం తగ్గిపోవడమే కాక సూక్ష్మజీవులు అభివృద్ధి తగ్గిపోతు న్నాయని రైతులకు సూచించారు. పక్రుతి వ్యవసాయం ద్వారా వరి సాగు చేయడం వలన భూమి సారవంతమవుతుందని వివరించారు. రసాయన ఎరువులు తగ్గించుకొని పీఎం డి ఎస్ మరియు ఘన జీవామృతం ధ్రువ జీవామృతం వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ( ఏ డబ్ల్యు డి) ఆరు తడిపొడి పంటలుసాగుచేసుకోవలన్నరు. నీరుకరెంట్ ఆదా ఆవుతుంది అన్నరు. పిలకలు అదికంగారావడం అదా ఆవుతుంది అన్నరు. మండలవ్యవసాయ అధికారి కె శ్రీదేవి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఐదు పంట నమోదును చేయించు కోవాలని కోరారు. అలాగే ఆగస్టు 15 లోపల వరి కి ప్రీమియం చెల్లించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే మినుములు మినీ మినికిట్ అందుబాటులో ఉన్నాయి. కావాల్సిన రైతులు దగ్గరలో ఉన్న రైతుసేవ కేంద్రాలను సంప్రదించవలసిందిగా తెలియజేశారు .వ్యవసాయ అధికారి జిల్లా వనరూల కేంద్రం కె సుచిత్ర రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులకు మార్పులు చేసుకోవాలని మరియు భూసార పరీక్షలను చేసుకొని వాటి అనుకూలంగా ఎరువులను వాడుకోవాలని సూచించారు. నానో యూరియా వినియోగాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఏఏ. కమలి,వైపి. భారత్ కుమార్, ఎన్ఎఫ్ ఏ.నరసింహారెడ్డి, ఐసిఆర్ పిఎస్ లు రైతులు హాజరు కావడం జరిగింది.

# భారతదేశ అణు ఇంధన చక్రంలో యురేనియం ఒక ముఖ్యమైన మూలకం

- ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్ర విద్యార్థులు
- తుమ్మలపల్లె యుసిఐఎల్‌ను సందర్శించిన విద్యార్థులు



**వేముల జూలై 29:-** భారతదేశ అణు ఇంధన చక్రంలో యురేనియం ఒక ముఖ్యమైన మూలకమని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్ర విద్యార్థులు పేర్కొన్నారు. అణుశక్తి విభాగం డిఏఈ 75వ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా వేముల మండల పరిధిలోని స్థానిక తుమ్మలపల్లి యూసీఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)ను హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్ర విభాగ విద్యార్థుల బృందం మంగళవారం ఉదయం సందర్శించారు. అందులో భాగంగా యూసీఐఎల్ సీనియర్ అధికారులు విద్యార్థులకు హృదయపూర్వకంగా స్వాగతించి..దేశం యొక్క అణుశక్తి కార్యక్రమానికి కంపెనీ సహకారం యొక్క అవలోకనాన్ని అందించారు. అనంతరం యురేనియం మైనింగ్ మరియు ప్రాసెసింగ్ యొక్క కార్యాచరణ అంశాలపై విద్యార్థులకు క్లుప్తంగా తెలియపరిచారు. అలాగే ఈ సందర్శనలో గని స్థలం,ప్రాసెసింగ్ ప్లాంట్ మరియు పర్యావరణ నిర్వహణ సౌకర్యాల యొక్క గైడెడ్ టూర్ ఉన్నాయి. తుమ్మలపల్లె నిక్షేపం యొక్క భూగర్భ శాస్త్రం,ఆ ప్రదేశంలో ఉపయోగించే ప్రత్యేకమైన ఆల్కలీన్ లీచింగ్ టెక్నాలజీ మరియు స్థిరమైన మైనింగ్ పద్ధతులకు కంపెనీ నిబద్ధతను యూసీఐఎల్ నిపుణులు వివరించారు. దీంతో యురేనియం అన్వేషణ మరియు మైనింగ్ రంగంలో భౌగోళిక శాస్త్రాల ఆచరణాత్మక అనువర్తనాలపై విద్యార్థులకు విలువైన అంతర్దృష్టులను అందించారు. అధునాతన మైనింగ్ మరియు ప్రాసెసింగ్ టెక్నాలజీలను ఆచరణలో చూసే అవకాశాన్ని సందర్శకులు అభినందించడమే కాకుండా సులభతరం చేసినందుకు యూసీఐఎల్ మరియు డిఏఈ లకు ఉస్మానియా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యా ఔట్రీచ్ చొరవ డిఏఈ యొక్క మైలురాయి 75వ సంవత్సర వేడుకల్లో భాగంగా విద్యాపరమైన నిశ్చితార్థం మరియు ప్రజా అవగాహన పట్ల యూసీఐఎల్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందనీ ఇది సైన్స్,విద్య మరియు జాతీయ అభివృద్ధి మధ్య సినర్జీని హైలైట్ చేస్తుందనీ కిసోర్ భగత్,సుమన్ సర్కార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్జాద్ అలీ,ఎల్.రాజేష్,మోహన్ రెడ్డి,వాసుదేవ్ రెడ్డి,విజయ్ కుమార్,విపిన్ కుమార్ శర్మ,ఎన్.వి.రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెడుతున్న ఆన్‌లైన్ వ్యవస్థ



**తొండూరు జులై 29:-** సర్వర్ స్తంభనతో బీమా అవకాశాలూ మూసుకుపోతున్నాయని రైతన్నల ఆవేదనలకు తీరే దారి ఎక్కడ?రైతులకు భరోసా కలిగించాలనే లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన( పి ఎం ఎఫ్ బి వై ), వ్యవస్థాపక ఉద్దేశాలకు విరుద్ధంగా, ఇప్పుడు రైతులకు బాధా భీతితో కూడిన పేరుగా మారుతోంది. వేసవిలో దుమ్ము దులిపే వర్షాభావ పరిస్థితుల మధ్య పెట్టిన పంటలు బాగుండాలన్న ఆశతో రైతులు బీమా చేయించుకోవాలనుకుంటే, ఆన్‌లైన్ సర్వర్‌ల మొరాయింపు వారిని దిక్కుతెలియని స్థితిలోకి మార్చేస్తున్నది. బీమా చేసుకోవాలన్న ఉత్సాహం... సర్వర్ మూలంగా నిరాశగా మారుతోందనిచాలా మంది రైతులు గ్రామ సచివాలయాల వద్దకు వెళు న్నారు. ఆధార్, పాస్‌బుక్, పంట వివరాలన్నీ సిద్ధంగా ఉంచుకున్నా సర్వర్ పని చేయడం లేదని తర్వాత రండి అన్న సమాధానం మాత్రమే వింటున్నారు. ఈరోజు కాదు, రేపూ అదే పరిస్థితి సాంకేతిక లోపాలు, లో డేటా స్పీడ్, పోర్టల్ మొరాయింపు లాంటి సమస్యలే ఓటమికి కారణమవుతున్నాయి. "పథకం ఉంది. నిబంధనలు ఉన్నాయి. కానీ పనిచేసే మౌలిక వసతులే లేవు..." అంటున్నారు నిరాశ చెందిన రైతులు. నష్టాల్లో రైతులు... గడువు దాటిపోతుందనే భయంబీమా గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరూ రైతుల పరిస్థితిని పట్టించుకోవడం లేదు. పంట నష్టమైతే భర్తీ అయ్యే నమ్మకంతో బీమా చేసుకోవాలన్న ఆశను సర్వర్ మూతపెట్టేస్తోంది. "పద్ధతిగా పని చేసినా చివరికి బీమా రాకపోతే మాకు న్యాయం జరిగిందా?" అంటూ స్థానిక రైతులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. పద్ధతి మారితేనే పథకం ఫలితంఫసల్ భీమా యోజన అమలులో ఉన్న లోపాలు బయటపడుతున్నాయి. పెద్దలు చెబుతున్న 'డిజిటల్ ఇండియా' రైతు మెట్టులో మాత్రం మట్టికరిపోతోంది. సర్వర్ పనితీరు మెరుగుపరచకపోతే, ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా ప్రజలకు చేరవు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల ంటే మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం అత్యవసరం అని ప్రజలు అనుకో వడం జరుగుతుంది **రైతుల డిమాండ్లు - ప్రభుత్వం స్పందించాలి రైతులు కోరుతున్నవి:** బీమా గడువు మరింత పెంచాలని ఆన్‌లైన్ సేవలకు బదులుగా ఆఫ్‌లైన్‌లో కూడా అవకాశం ఇవ్వాలని సచివాల యాల్లో ప్రత్యేక సాంకేతిక సాయం కేంద్రాలు ఏర్పాటు చేయాలనిసర్వర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఇప్పటికే దెబ్బతిన్న రైతులకు ప్రత్యేకంగా నమోదు అవకాశం కల్పించాలి ఉపసం హారంఈ సంవత్సరము వర్షాకాలం పంటలు బాగుండకపోతే. వ్యవసాయానికి గండిపడితే... రైతుకు రక్షణగా నిలవాల్సిన ఫసల్ భీమా యోజనే లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ప్రభుత్వాలు ఈ సమస్యను తక్షణమే పట్టించుకుని రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని చూపించాల్సిన సమయం ఇది. లేకపోతే ఇది కూడా వేరే వాగ్దాన పథకాలలాగే పత్రికల వరకే పరిమితమవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఈవ్ టీజింగ్‌పై విద్యార్థినులకు అవగాహన

**ఉరవకొండ జూలై 29: -** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎస్సై జనార్ధన్ నాయుడు విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విద్యార్థి నల్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈ టీజింగ్కు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్యవివాహాలు చట్ట వ్యతిరేకం అన్నారు. బాల్య వివాహాలు ప్రోత్సహించకూడదన్నారు. ఎవరైనా బాల్యవివాహాలకు ఒత్తిడి తెస్తే వారి సమాచారం తమకు అందించాలని తెలిపారు. అలాంటి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని పి జనార్ధన్ నాయుడు పేర్కొన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడకూడదు అన్నారు. మద్యం మత్తు పానీయాలు జోలికి వెళ్ళకూడదని హితవు పలికారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ఎట్టి పరిస్థితుల్లో ఆన్సర్ చేయవద్దన్నారు. ఆధార్ కార్డు అప్డేషన్, ఓటిపి తదితర విషయాలు తెలపాలంటూ వచ్చే ఫోన్ కాల్స్ నువ్వు నమ్మొద్దు అన్నారు. అనవసరమైన ఆప్స్ జోలికి వెళ్ళవద్దని హెచ్చరించారు. సైబర్ మోసం, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల వినిమయ సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలన్నారు. విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. రహదారి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో వేగం పాటించకుండా, రహదారి నియమాలు పాటించాలని కోరుతూ విద్యార్థులకు ఎస్సై జనార్ధన్ నాయుడు అవగాహన కల్పించారు.



## పులివెందుల టౌన్‌లోని బ్యాంకు మేనేజర్లతో సమావేశం



**పులివెందుల టౌన్ జులై 29:-** కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు, పులివెందుల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సూచనల మేరకు పులివెందుల టౌన్ లో బ్యాంకు దొంగతనాలు గాని, ఏటీఎం దొంగతనాలు గాని జరగకుండా ముందస్తు తీసుకునే జాగ్రత్తలు గురించి పులివెందుల టౌన్ లోని అన్ని బ్యాంకీ మేనేజర్లతో సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవలసిన జాగ్రత్తలు, సెక్యూరిటీని ఏర్పాటు చేసుకునే విషయం గురించి, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, వాటి పనితీరు గురించి ప్రతిరోజు బ్యాంకు మేనేజర్లు పై వాటిని పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏమైనా విషయములు ఉన్న యెడల వెంటనే పోలీస్ స్టేషన్ కు తెలపవలెనని పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్.కె చాంద్ బాషా మీటింగ్ ఏర్పాటు చేసి బ్యాంకు మేనేజర్లకు తగు సూచనలు ఇచ్చి కౌన్సెలింగ్ చేసినారు

## నేటి నుంచి జెడ్పిటిసి నామినేషన్లు

**పులివెందుల జులై 29:-** పులివెందుల జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మరణించడంతో ఉప ఎన్నికలు విడుదల చేయడం జరిగింది. జడ్పిటిసి ఎన్నికల సంబంధించి బుధవారం నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. పులివెందుల జడ్పిటిసి పరిధిలో మొత్తం ఓటర్లు 10601 మంది ఉండగా వాటిలో స్త్రీలు 5464 మంది, పురుషులు 5137 మంది ఉన్నారు. ఈనెల 30 నుంచి ఆగస్టు 1వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ. 2 తేదీ పరిశీలన, మూడో తేదీ తిరస్కరణ, ఐదో తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపల ఉపసంహరణ ఉంటుంది. 12వ తేదీ ఎన్నికలు 14వ తేదీ ఓట్ల లెక్కింపు చేయనున్నారు.

## కమలాపురం మండలం పెద్ద చెప్పలి హైస్కూల్ హెచ్ఎంను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప రూరల్ జులై 29:-** కమలాపురం మండలం పెద్ద చెప్పలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి మద్యం తాగి పాఠశాలకు వెళ్లిన నేపథ్యంలో స్కూల్ నుంచి బయటకు పంపిన సహచర ఉద్యోగులు.. ఈ విషయం ఎల క్ట్రానిక్ మీడియాలో ప్రచారం కావడం తో జిల్లా కలెక్టర్ ప్రధానో పాధ్యాయులను సస్పెండ్ చేశారు ఈ విషయంపై సమగ్ర విచార ణ చేసేందుకు డిఈఓ ని విచారణ అధికారిగా నియామకం.

## నేడు బ్రాహ్మణపల్లె శ్రీఅవధూత నారాయణ స్వామి వారి ఆరాధనోత్సవం

**పులివెందుల రూరల్ జూలై 29:-** పట్టణానికి సమీపంలో ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామంలో 25 ఏళ్ల క్రితం జీవించి, అప్పట్లో భూత,వర్తమాన, భవిష్యత్తు కాలాల గురించి ప్రజలకు వివరిస్తూ, తన అతీంద్రీయశక్తుల ద్వారా ఎన్నో మహిమలు ప్రదర్శించి, జూలై 30, 2000సంవత్సరంలో శివసాన్నిధ్యం చేరుకున్న తలారి కుటుంబానికి చెందిన అవధూత శ్రీనారాయణస్వామి వారి 25వ ఆరాధనోత్సవం నేడు గ్రామంలోని హైస్కూలు ఎదురుగా ఉన్న శ్రీ నారాయణస్వామి దివ్యమందిరంలో ఏర్పాటు చేయబడినదిఉదయం 7 గంటల నుండి పూజ, తీర్థప్రసాదాలు, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభమగును. బ్రాహ్మణపల్లి, వి.కొత్తపల్లి, నల్లపురెడ్డిపల్లి గ్రామాల కళాకారులచే భజన కార్యక్రమాలు, రాత్రి 8 గంటలకు గాలివీడు డాక్టర్ నాగేశ్వర బృందం వారి శ్రీహరి నాట్యకళామండలి వారిచే "చెంచులక్ష్మి నాటకం" ప్రదర్శించబడును. భక్తులెల్లరు విచ్చేసి స్వామిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావలెనని విజ్ఞప్తి.

## పంచాలి నగర్‌లో ఓపెన్ బూజింగ్ స్థల శుభ్రత కార్యక్రమం

**రేణిగుంట జులై 29:-** పబ్లిక్ హెల్త్ పై శ్రద్ధ చూపిస్తూ రేణిగుంట పోలీసులు వినూత్నంగా ముందుకు వచ్చారు. రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ జయచంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పంచాలి నగర్ ప్రాంతంలో ఓపెన్ బూజింగ్ స్థలాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు చైతన్యం కలిగించే ఉద్దేశంతో పాల్గొన్నారు. మలిన ప్రాంతాలు ప్రజారోగ్యానికి హానికరం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను కలిగించింది. రేణిగుంట పోలీసుల ఈ ప్రయత్నాన్ని స్థానికులు అభినందించారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి

● యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్



**పులివెందుల అర్బన్ జులై 29:-** ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయ ప్రధం చేయాలని మంగళవారం ఉదయం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా నాయకులు గఫూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని అలాగే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలనీ ఆగస్టు 7వ తేదీన చేయబోయే చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రదం చేయు బాధ్యత ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడి బాధ్యత అని తెలియజేశారు. గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని చెప్పి కోరుతున్నాము అని తెలియజేశారు.

## ఆటో మ్యుటేషన్‌తో ఆస్తి మార్పు సులభతరం

● బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి జులై 29:-** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో ఏదైనా ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై మార్చుకునేందుకు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వం నూతన విధానం తీసుకు వచ్చినదని అన్నారు. ఈ విధానం వలన స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆస్తి పన్నుల్లో ఆటోమేటిక్ గా మారుతాయని అన్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మ్యుటేషన్ చేసేందుకు సమయం పడుతుందని ఈ విధానం ద్వారా త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. తప్పు రికార్డులు లేకుండా సక్రమంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన p4 పథకాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు..మార్గదర్శకులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళుతున్నామని అన్నారు.

## మద్దికేరలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆర్డిఓ

● కస్తూర్బా పాఠశాల రైతు సేవ కేంద్రం తనిఖీ



**పత్తికొండ, మద్దికేర జూలై 29:-** పాఠశాల నిర్వహణలో విద్యార్థులకు అందిస్తున్న వసతులపై పక్కాగా వివరాలు నమోదు చేసుకోవాలని ఆర్డిఓ భరత్ నాయక్ సూచించారు. మంగళవారం కర్నూలు జిల్లా మద్దికేరలోని కస్తూర్బా పాఠశాలలో, రైతు సేవ కేంద్రంలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతులు, వారికి ప్రభుత్వం అందించే ఇతరత్రా సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సక్రమమైన బోధన అందించి ఉపాధ్యాయులు వారి వృద్ధి కోసం తోడ్పడాలని సూచించారు. అలాగే మండలంలోని రైతులకు అందిస్తున్న ఎరువులు విత్తనాల విషయాలపై ఖచ్చితమైన సమాచారం నమోదు చేసుకుని ఉండాలని రైతు సేవ కేంద్రం అధికారులకు ఆర్డిఓ సూచించారు. రైతు సేవ కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులు వివరాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మద్దికేర తాసిల్దార్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హైదరాబాద్ జూలై 29:-** నాగర్ కర్నూల్ నేషనల్ హై స్కూల్ లో 1987‐ 1988 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని తులీఫ్ గ్రాండ్ హోటల్ , తురక ఏంజెల్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ యొక్క విలువైన సమయాన్ని కేటాయించి 38 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన అల్లరి, గడిపిన మధుర స్మృతులను ఒక్కొక్క విద్యార్థులు వేదికపై గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు వారి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందరు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలలో కొనసాగాలని ఆకాంక్షించారు. 38 ఏళ్ల క్రింద చదువుకున్న విద్యార్థులు మరియు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సమాచారం ఇచ్చి ఒకే వేదికపై కలపడం ఆషామాసి విషయం కాదని ఆయన గుర్తు చేశారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహిం చారని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఎవరికి ఎవరు పక్కన ఉన్న మొబైల్ ఫోన్ చూసుకుంటూ పలకరి ంచని పట్టించుకోని పరిస్థితులలో కూడా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడాన్ని పూర్వ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాల, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , జీకే వెంకటేష్ , మహేష్, వెంకటపతి, చిన్న వెంకట స్వామి , నారాయణ, కే భాస్కర్ మొయినుద్దీన్ , కురుమయ్య పరమేశ్వర్ , విజెయుడు, ఈ . శ్రీనివాస్, ప్రకాష్ ,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ రెడ్డి , శ్రీనివాస్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి - జూపార్కు మార్గంలో వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి జులై 29:-** అలిపిరి నుండి జూ పార్కు వెళ్ళే మార్గంలో రోడ్డు పక్కన ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. అలిపిరి నుండి చెర్లోపల్లి వరకు వెళ్ళే మార్గాన్ని మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలిపిరి నుండి జూ పార్కు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి నుండి జూ పార్కు వరకు భవన నిర్మాణ వ్యర్థాలు, ఆహార పదార్థాల వ్యర్థాలను వేయడం వలన కుక్కలు, వన్య ప్రాణులు వస్తున్నాయని అన్నారు. దీంతో చిరుత పులులు వంటివి రోడ్లపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలిపిరి నుండి రోడ్డు పక్కన ఎక్కడా వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డీసీపీ ఖాన్, డి.ఈ. మధుబాబు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## బాలల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా భావిస్తూ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలి: డైరెక్టర్ భానుజ




**కడప జూలై 29:-** బాలల అక్రమ రవాణా తీవ్రమైన నేరంగా భావిస్తూ ఈ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం గుర్తించాలని రూరల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ భానుజ పిలుపునిచ్చారు.ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 నుంచి 29వ తేది వరకు బాలల అక్రమ రవాణాపై రైల్వే శాఖతోపాటు ఇతర శాఖలను సమన్వయం చేసుకుని ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలల అక్రమ రవాణా విషయంగా ప్రస్తుతం రూపం మారిందన్నారు. మన దేశంతోపాటు ఇతర దేశాలకు బాలలను తరలించి విక్రయించే చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ క్రమంలో పిల్లలను ఆకర్షించడం, భయపెట్టడం, కొనడం, అమ్మడం, దోపిడీ చేయడం కోసం వేరే ప్రదేశానికి తీసుకెళ్లడాన్ని తీవ్ర నేరంగా పరిగణించాలన్నారు. అనుమానాస్పద పరిస్థితుల్లో పిల్లలను ప్రయాణిస్తున్నట్లు చూసినట్లయితే 1098 లేదా 1800 1027 222 లేదా 83338 36639 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు, మహిళల అక్రమ రవాణా దారుల పట్ల అందరూ జాగరూకతతో వ్యవహారించాలని సూచించారు. ప్రసుత్తం తమ సంస్థ కడప, అన్నమయ్య, అనంతపురం సత్యసాయిజిల్లాలో పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడంతోపాటు రెస్క్యూ ఆపరేషన్, అవగాహన సదస్సులతో ప్రచారోద్యమం కొనసాగిస్తోందని తెలిపారు. అందరి సహకారాలతో పిల్లలు, మహిళల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 30 జులై 2025



# మానవతను చాటుకునే వారికి పి4 గొప్ప అవకాశం

**● మార్గదర్శుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప జూలై 29 :-** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 ఫౌండేషన్ కార్యక్రమం విధానం మానవతను చాటుకునే మార్గదర్శులకు గొప్ప అవకాశం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులోపి-4 కార్యక్రమంకు సంబంధించి జిల్లాలోని మార్గదర్శకులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మార్గదర్శులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో పేదరిక నిర్ములనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పి4 ఫౌండేషన్ ద్వారా.. ప్రతి బంగారు కుటుంబం కూడా భవిష్యత్ మార్గదర్శిగా ఎదగగలదని ఆకాంక్షించారు. మన ఉన్నతికి ప్రతిస్థాయిలో నిస్వార్థంగా సాయం చేసిన వారు ఎంతో మంది ఉంటారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని మనం స్వచ్ఛందం గా మనకు చేతనైన సాయంను అవసరమైన కుటుంబాలకు అందిద్దామని పిలుపునిచ్చారు. పి4 ఫౌండేషన్ ద్వారా మనం మరో పది మందికి సాయం చేసే అవకాశం మనకు కలుగుతుందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబాలు' పేరు తో రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీ-4(పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలో మార్గదర్శులకు పి- 4 కార్యక్రమంపై అవగాహనకల్పించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పి - 4 కార్యక్రమం అమలు తీరును వివరిస్తూ.. తద్వారా బంగారు కుటుంబాలు సాకారం ఎలా జరుగుతుందనే విషయాన్ని క్షుణ్ణంగా వివరిస్తున్నారు.మన సంపాదనలో దశమ భాగాన్ని సమాజం కోసం కార్తి చేయాలనే.. శాస్త్రాలు చెప్పిన ప్రకారం.. దశమ భాగాన్ని పంచలేక పోయినా 2-5 వ భాగం సమాజం కోసం ఖర్చు చేస్తే.. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలం అని






మార్గదర్శులను గుర్తు చేశారు. తలా పిడికెడు గుప్పిడి బియ్యం పోగుచేసి.. ఒక కుటుంబం ఆకలి తీర్చే పురాతన పద్ధతిని ఆధారంగా చేసుకుని, పేదరిక నిర్మూలనలో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం స్ఫూర్తితో.. రాష్ట్ర ప్రభుత్వం పి4 ఫౌండేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.మన దైనందిన జీవితంలో మన చుట్టూ ఉన్నవారికి మనకు తెలియకుండానే ఏదొక విధంగా సహాయం చేసి ఉంటామని తెలిపారు. మనం ఈ రోజు ఒక సామాజిక హోదాను, గుర్తింపును కలిగిన స్థాయిలో ఉన్నామంటే.. మనం ఈ స్థాయికి రావడానికి మన జీవితంలో ఒక్కరు కానీ అంతకంటే ఎక్కువ మంది స్ఫూర్తి దాతల సహాయం చేసి ఉంటారనే విషయాన్ని గుర్తు చేశారు.స్టార్ట్ అప్ కల్చర్ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 ఫౌండేషన్ అమలు కార్యక్రమం మార్గదర్శులను ఎంతో స్ఫూర్తినిస్తోందన్నారు. అందుకోసం.. ప్రతి గ్రామంలోని అన్ని కుటుంబాలను 360ళీ కోణంలో వారి అవసరాలను పరిశీలించి... ఒక యాప్ ద్వారా ఆయా కుటుంబాల అవసరాలను సూచించడం జరిగిందన్నారు. మార్గదర్శులుగా మీకు నచ్చిన, చేయదగిన సాయాన్ని, అవసరాన్ని కోరే కుటుంబాలకు సహాయం అందించవచ్చున్నారు.జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు మార్గదర్శుల సహకారంతో బంగారు కుటుంబాలకు బంగారు భవిష్యత్తును అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శులు సహృదయంతో ముందుకు సాగాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసుకొని బంగారు కుటుంబాల దత్తత ఎంపిక నమోదు క్షేత్ర స్థాయిలో వేగవంతంగా పూర్తి చేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు మేరకు మార్గదర్శులను దత్తత తీసుకోవాలన్నారు.మన జిల్లాకు చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలన్నారు. ఎంపీడీవోలు, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లతో పలు పి 4 బంగారు కుటుంబాలను గుర్తించి వారి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పి4 బంగారు కుటుంబాల కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మార్గదర్శుల నుండి వారు చేస్తున్న సేవలు, వారి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించారు. కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్, సిపిఓ హజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పాఠశాలలో తూగుతున్న హెడ్ మాష్టర్

**కమలాపురం జులై 29:-** భావితరాలకు బాటలు వేస్తూ విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను తీర్చిదిద్ది వారికి ఆదర్శంగా నిలవాల్సిన ఓ హెడ్ మాష్టర్ తప్పతాగి పాఠశాలకు వచ్చాడు.కమలాపురం మండలంలో పెద్దచెప్పలి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ మాష్టర్ ఓబుళరెడ్డి మంగళవారం ఫుల్ గా మద్యం షేవించి మత్తులో తూగుతున్న ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో పాఠశాలలో తూగుతున్న హెడ్ మాష్టర్ ను మీడియా ప్రశ్నించగా మద్యం త్రాగడం తప్పే కానీ నేను వేరే ఏతప్పు చేయలేదని హెడ్ మాష్టర్ సమర్థించుకున్నాడు. మిగిలిన ఉపాధ్యాయులు రిజిష్టర్ లో కూడా సంతకం చేయలేదని ఇలా ఇది మొదటిసారి కాదని ఆయనకు ఏవో కుటుంబ సమస్యలు ఉన్నాయంటూ వెనకేసుకొచ్చారు. హెడ్ మాష్టర్ ప్రతీరోజూ మద్యం సేవించే విధులకు హాజరవుతారని తమను హీనంగా హింసిస్తున్నారని ఈ విషయం మండల ఎంఈఓలకు కూడా తెలుసని కింది స్థాయి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.రిజిష్టర్ లో ప్రతిరోజూ సంతకం చేయడని సాయంత్రం ఇంటికి వెళ్ళే సమయంలో రెండు సంతకాలు చేసి వెళ్తారని ఆరోపణలు ఉన్నాయి.అనంతరం నిమిషాల వ్యవధిలో అటెండర్ సహాయంతో ఉపాధ్యాయులందరూ కలిసి బయటకు పంపించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరు గాయాలు



**పెండ్లిమర్రి జులై 29:-** పెండ్లిమర్రి మండలం బాలయ్య గారి పల్లి వద్ద కడప పులివెందుల రోడ్డుపై ప్రమాదం. వెల్లటూరు గ్రామానికి చెందిన నాదెండ్ల సుభాన్, పగడాల పల్లి గ్రామానికి చెందిన పుల్లారపు హరి కలిసి మోటార్ సైకిల్ పై కదిరి కి వెళ్లి తిరిగి వెల్లటూరు గ్రామానికి వస్తుండగా బాలయ్య గారి పల్లి గ్రామం దగ్గర కడప పులివెందుల రోడ్డుపై ముందువైపు ఒక ట్రాక్టర్ ట్రాలీ తోటి వెళుతుండగా ట్రాలీకి వెనుక వైపు అతివేగంగా వచ్చి ఢీ కొనటం వలన నాదెండ్ల సుభాన్ అక్కడికక్కడికే మృతి చెందగా, గాయపడిన పుల్లారపు హరిని పోలీసు వారు 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం పంపించి వేసినారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయాలి

**● ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా.పి.కృష్ణయ్య**

**కర్నూలు జూలై 29:-** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయాలని, అన్ని శాఖలు బాధ్యత తీసుకుని ఫలితాలను సాధించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి.కృష్ణయ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తో కలిసి స్టేక్ హోల్డర్ విభాగాలతో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణ అనేది చాలా ముఖ్యమని, అందులోనూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు చాలా ప్రమాద కరమని, అక్టోబర్ 2 లోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల మూడవ శనివారం క్షేత్ర స్థాయిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే, ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఉందో అధికారులు గుర్తించాలన్నారు. పట్టణాలు, నగరాల్లో జనాభా ఎక్కువగా ఉండడం వల్ల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, మున్సిపల్ కమిషనర్లు ఈ అంశంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఒకప్పుడు గుడ్డ సంచులు, వైర్ బ్యాగ్ లతో మార్కెట్ కి




వెళ్ళేవారమని, మరల పాత పద్ధతికి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు.చేనేత జౌళి శాఖ సహకారంతో మెప్మా అధికారులు మహిళా సంఘాల సభ్యులతో గుడ్డ సంచులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే గ్రామాల్లో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు అయ్యేలా డిపిఓ, డి ఎల్ పి ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ స్థాయిలో ప్రజలను ఈ అంశంలో చైతన్య పరిచేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఎయిర్పోర్ట్, రైల్వే స్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ లలో కూడా ప్లాస్టిక్ నిషేధం గురించి అడ్వర్టైజ్మెంట్ ల ద్వారా ప్రజలను జాగృతం చేయాలని సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను రవాణా చేస్తే జరిమానా వేయడం జరుగుతుందని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులు వారి క్లయింట్ లకు తెలియచేయాలని సూచించారు.ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, ఎమ్మెస్ఎంఈ ల ద్వారా జ్యూట్ బ్యాగ్, బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచుల ఉత్పతి చేసేందుకు చిన్న చిన్న యూనిట్ లు ఏర్పాటు చేసేందుకు ప్రమోట్ చేయాలని ఛైర్మన్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ షీట్స్ ఉపయోగించకుండా ప్రత్యామ్నాయంగా ఏమి ఉపయోగించాలి అని వెరిఫై చేయాలని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 2 వ తేది నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జూన్ 5 వ తేదీ నుండి ప్లాస్టిక్ వాడకం పై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ, కమర్షియల్ ట్యాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో మల్టీ డిపార్ట్మెంట్ టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి నిషేధం కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంతున్నామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, గనుల శాఖ డిడి రవిచంద్, డి ఎస్ ఓ రఘువీర్, డి పి ఓ భాస్కర్, డిటీసీ శాంత కుమారి, మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరూ ఇద్దరే. మాట నిలుపుకోని ముఖ్యమంత్రి



**ఉరవకొండ జులై 29:-** నాటి ముఖ్యమంత్రి ఆలా, నేటి ముఖ్య మంత్రి ఇలా అని ఇద్దరూ సీమ ముఖ్య మంత్రుల దారి ఒకటే అని సీనియర్ న్యాయ వాది జీవీ కృష్ణమూర్తి ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు. తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి మాట తప్పారని న్యాయవాది కృష్ణమూర్తి తూర్పారబట్టారు. రాయలసీమ ప్రాంత వాసులైన ఇద్దరు ముఖ్యమంత్రులకు సీమాభివృద్ధిపై పట్టీ పట్టనట్టుగా వ్యవహరించడం తగదన్నారు. మాట ఇచ్చి మాట నిలుపుకొని ముఖ్య మంత్రులుగా చరిత్రలో నిలబడిపోతారన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం కంప చెట్లు తొలగింపు ఖర్చు రూ 300 కోట్లు ఖర్చు పెట్టారని. కర్నూలులో బెంచ్ ఏర్పాటుకు కంప చెట్లు తొలగింపు ఖర్చు కూడా కాదని కృష్ణమూర్తి తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని సీనియర్ అడ్వకేట్ జీవీ కృష్ణమూర్తి ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

# వేరుశనగ పంటకు రక్షక పంటగా సజ్జ లేదా జొన్న వెయ్యాలి

**● వేముల మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేసు ● రాబోయే రోజుల్లో రోబోటిక్ వ్యవసాయం క్రియాశీలకమన్న ఏ.ఓ**

**వేముల జూలై 29:-** వేరుశనగ పంటకు రక్షక పంటగా సజ్జ లేదా జొన్నను చిక్కగా వేయాలని వేముల మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేసు రైతులకు సూచించారు.మంగళవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక రాచుకుంటపల్లి మరియు మబ్బుచింతలపల్లి గ్రామంలో వారు రైతులతో కలిసి "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించి..ఖరీఫ్ పంటల యొక్క స్థితిగతులను గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు.అందులో భాగంగా ఏ.ఓ జిపి ఓబులేసు మాట్లాడుతూ...సాగులో ఉన్న వేరుశనగ పంట దిగుబడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియపరుస్తూ..వేరుశనగకు రక్షక పంటగా సజ్జ లేదా జొన్న పంట చిక్కగా వేసుకోవడం వలన రసం పీల్చే పురుగు ఉధృతి తగ్గుతుందనీ,మొవ్వ కుళ్ళు నివారణ కూడా నివారించబడుతుందన్నారు. అలాగేజిప్సం వాడకంవలన నూనెలో గింజ శాతం మరియు నాణ్యత పెరుగుతుందనీ,ఎకరాకు 2 క్వింటాలు జిప్సం వాడితే కనుక మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు.రైతు సోదరులకు జిప్సం,జింక్ మరియు సల్ఫేట్ వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అంతకుముందుగా రైతులకు డ్రోన్ టెక్నాలజీ మరియు వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరిస్తూ..రాబోయే రోజుల్లో రోబోటిక్ వ్యవసాయం క్రియాశీలకంగా మారుతుందని ఏ.ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఈఓ సురేష్,వి.హెచ్.ఏ గోపి,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.








## దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు అన్నదానం

**లక్కిరెడ్డిపల్లి మన జనప్రగతి జులై 29:-** రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు అన్నదానం ఏర్పాటు చేశారు శ్రీరాముని కుల గురువైన వశిష్ట మహర్షితో తపస్సు చేసిన ప్రదేశం శ్రీరాముడు స్వయం ప్రతిష్టించిన తన తల్లిదండ్రులైన దశరథ మహారాజు స్వామి, భక్తుల కోరిన కోరిక తీర్చే కొంగు బంగారయ్య స్వామి శనివారం ఉదయం నుంచి తాళంభజన మరియు వాల్మీకి రామాయణం పారాయణం జరిగినది ఈ కార్యక్రమం అన్నదానం ఏర్పాటు చేసింది దాతలు నేర్సుపల్లి చౌడం వెంకట్ రమణ శ్రీమతి భారతమ్మ చౌడం వెంకటేష్ డీలర్ శ్రీమతి రెడ్డమ్మ వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తాసిల్దార్ విజయలక్ష్మి మండల ఆఫీస్ లందరూ వచ్చారు, టీడీపీ యువ నాయకుడు సానే రాహుల్, దేవరగుట్టపల్లి యూత్, ఆలయ ధర్మకర్త సోము రామ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సానే సుబ్బ రామయ్య, కువైట్ సిద్దయ్య, మేడి శెట్టి రెడ్డయ్య, మరియు భక్తులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమం దశరథ మహారాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి

# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిధులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే



దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు. ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది. పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రింపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# ఆపరేషన్ సిందూర్‌పై సందేహాలా..




**● ఉగ్రమూకలను అణచివేస్తే సంతోషించరా ● మాజీ హోంమంత్రికి ఉగ్రవాదుల ఉనికిపై అనుమానాలా ● లోక్‌సభలో సిందూర్ అమిత్ షా ప్రసంగం ● చిందబరం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ● ముగ్గురు పహల్గా ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై29:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారణంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తాయనుకుంటే.. సందేహాలు వ్యక్తం చేస్తున్నాయంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిషా మాట్లాడారు. విపక్ష ఎంపీల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులను మట్టు-బెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు.. ఆధారాలు ఉన్నాయా అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్ షా స్పందించారు. పాక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వాల్సిన అవసరం ఏంటంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి కొన్ని పాక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడించారు. పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. మంతం, పేరు అడిగి మరీ చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలో ఉన్న హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు- నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో గడిచిన నెలరోజులుగా ఆ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే, జైషే ఉగ్రవాదుల కదలికల కోసం గడిచిన 14 రోజులుగా మరింత ముమ్మరంగా నిఘాను పెంచాయి. ఈ క్రమంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో రెండు రోజుల కిందట అనుమానస్పద కమ్యూనికేషన్లను భారత సైన్యం పసిగట్టింది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు- పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు- అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు- పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు. విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్‌ఐఎకు అప్పగించామని వివరించారు. ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు- స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని అమిత్ షా చురకలంటించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోడీ వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భద్రతా దళాల దాడుల్లో పలువురు ఉగ్రవాద నేతలు కూడా హతమయ్యారని వివరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పామని, పాకిస్థాన్ దాడుల్లో ఇక్కడి గురుద్వారా, దేవాలయం ధ్వంసమయ్యాయని హోంశాఖ మంత్రి తెలియజేశారు.



# కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష

**● రద్దయ్యిందన్న వార్తలను ఖండించిన కేంద్రం**

**న్యూఢిల్లీ,జూలై29:** కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దయ్యిందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి. యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు. దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు- ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

# టీమిండియా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించింది

## 2-2తో సిరీస్ ను సమం చేస్తాం
## ధీమా వ్యక్తం చేసిన కోచ్ గౌతం గంభీర్



ఇంగ్లాండ్ తో ఈనెల 31 నుంచి లండన్ లోని ద ఓవల్ మైదానంలో జరిగే ఐదో టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ లెవన్ గురించి చర్చ నడుస్తోంది. ముఖ్యంగా జట్టులో స్టార్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడా.. లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. నిజానికి ఈ టెస్టు ప్రారంభానికి ముందే బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడతాడాని టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండో టెస్టులో పెవలియన్ కు పరిమితమయ్యాడు. మూడు, నాలుగు టెస్టులో తను ఆడాడు. దీంతో తనకు కేటాయించిన మూడు టెస్టులు ముగిశాయి. అయితే జట్టు ప్రాధాన్యత రిత్యా ఐదో టెస్టులో తను ఆడతాడా... లేదా అన్న దానిపై జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టులో పేసర్లంతా ఫిట్ గా ఉన్నారని, అయితే బుమ్రా ఆడటంపై మాత్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సిరీస్ లో మూడు టెస్టులే ఆడినప్పటికీ, బుమ్రా మాత్రం అదరగొట్టాడు. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఇప్పటివరకు 14 వికెట్లను కేవలం 26 సగటుతో మాత్రమే తీశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండటం విశేషం. ప్రత్యర్థి జట్టు కూడా బుమ్రా బౌలింగ్ ను ఆచితూచి ఆడుతుండగా, మిగతా వారిపైన మాత్ర విరుచుకుపడుతుంది. ఐదో టెస్టుకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ.. తమ జట్లు అనుభవ రహితంగా ఉందని, అయినప్పటికీ గొప్ప పోరాట పటిమ ప్రదర్శించిందని కొనియాడాడు. ఇదే స్ఫూర్తితో ఐదో టెస్టును గెలిచి, 2-2తో సిరీస్ ను సమం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు. గంభీర్ మాటలను బట్టి, ప్లేయింగ్ లెవన్ లో మార్పులు తప్పేలా కనిపించేటట్లు లేదు. బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమంతట తాము తప్పుకుంటే తప్పా, వారు ప్లేయింగ్ లెవన్ లో ఆడతారు. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరు ఆడకపోయినా, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. మూడో పేసర్ గా విఫలమైన అన్షుల్ కాంబోజ్ ను తప్పించి, అతని స్థానంలో ఆకాశ్ దీప్ ను ఆడించవచ్చు. బ్యాటింగ్ లైనప్ లో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆడతారు. మూడోస్తానంలో సాయి సుదర్శన్ కు మరో ఛాన్స్ దక్కుతుంది. నెం.4లో కెప్టెన్ శుభమాన్ గిల్ ఆడతాడు. గాయంతో రిషభ్ పంత్ దూరం కావడంతో అతని స్తానంలో ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయంగా మారింది. అయితే తను ఏడో నెంబర్లో బ్యాటింగ్ చేసే అవకాశముంది. దీంతో ఐదు, ఆరు స్తానాల్లో వరుసగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను ఆడించే చాన్స్ ఉంది. ఒకవేళ వికెట్ స్పిన్ కు అనుకూలిస్తే శార్దూల్ ఠాకూర్ స్తానంలో కుల్దీప్ యాదవ్ ను ఆడించొచ్చు. ఏదేమైనా పిచ్ పరిస్థితి, ఆటగాళ్ల లభ్యతను బట్టి టీమిండియా మేనేజ్ మెంట్ ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# మహేష్ తాంబే సరికొత్త వరల్డ్ రికార్డు..



క్రికెట్ అభిమానులంతా ఆశ్చర్యపోయే విధంగా ఫిన్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ మహేష్ తాంబే అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. ఎస్టోనియా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 8 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. దీంతో టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్‌గా మహేష్ తాంబే ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించడానికి ఆయన కేవలం 2 ఓవర్లలో 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. గతంలో ఈ రికార్డు బహ్రెయిన్‌కు చెందిన జునైద్ అజీజ్ పేరిట ఉండేది. ఆయన 2022లో జర్మనీపై 10 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టారు. కానీ, మహేష్ తాంబే అంతకంటే తక్కువ బంతుల్లోనే ఈ రికార్డు పూర్తి చేశాడు.ఆదివారం జరిగిన ఫిన్‌లాండ్ వర్సెస్ ఎస్టోనియా మూడో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎస్టోనియా 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఒకానొక దశలో ఎస్టోనియా 14.3 ఓవర్లలో 104 పరుగులు చేసి, 8 వికెట్లు చేతిలో ఉండటంతో మంచి స్థితిలో ఉంది. కానీ మసూద్ మూడో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. మహేష్ తాంబేతో పాటు జునైద్ ఖాన్ 2 వికెట్లు తీయగా, అమ్జాద్ షేర్, అఖిల్ అర్జునం, మాధవ ఒక్కో వికెట్ పడగొట్టారు.తాంబే కేవలం 8 బంతుల్లోనే 5 వికెట్ల ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. అతను 5 వికెట్లు పడగొట్టిన బ్యాట్స్‌మెన్‌లు %-% స్టెఫెన్ గోచ్, సాహిల్ చౌహాన్, ముహమ్మద్ ఉస్మాన్, రూపమ్ బారువా, ప్రణయ్ గీవాలా. ఫిన్‌లాండ్ జట్టు 142 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో ఛేదించి విజయం సాధించింది. అరవింద్ మోహన్ 60 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో అజేయంగా 67 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ విజయం ఫిన్‌లాండ్‌కు 2-1 తేడాతో సిరీస్‌ను అందించింది.39 ఏళ్ల మహేష్ తాంబే 2021లో ఫిన్‌లాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు.

# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా



రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు.2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.


# ఇంగ్లాండ్ గడ్డపై సెంచరీల వర్షం



## సిరీస్‌లో ఏకంగా 18 సెంచరీలు


భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌ల హవానే కొనసాగింది. రెండు జట్ల బ్యాట్స్‌మెన్‌లు కలిసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో రికార్డులు సృష్టించారు. ముఖ్యంగా భారత యువ సంచలనం శుభమన్ గిల్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టిస్తే, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒక టెస్ట్‌లో 5 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ సాధించి తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. సాధారణంగా ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని, మేఘావృతమైన వాతావరణంలో స్వింగ్, సీమ్ కూడా ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ, మేఘాలు ఉన్నప్పటికీ, ఈ కఠిన పరిస్థితుల్లో కూడా బ్యాట్స్‌మెన్‌లే అదరగొట్టారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఏకంగా 18 సెంచరీలు నమోదయ్యాయి.మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో మొత్తం 5 సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో 3 సెంచరీలు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి వచ్చాయి. ఈ మూడు సెంచరీల పుణ్యమా అని నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మొత్తం 18 సెంచరీలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించారు. మొత్తం 18 సెంచరీలలో, 11 సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించగా, 7 సెంచరీలు మాత్రమే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లు చేశారు. శుభమన్ గిల్ ఈ సిరీస్‌లో ఏకంగా 4 సెంచరీలు కొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.ఇక ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 2 సెంచరీలు చేయగా, బెన్ స్టోక్స్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జేమ్స్, ఓలీ పోప్ తలో సెంచరీ సాధించారు. సెంచరీల విషయంలో టీమిండియా ఇంగ్లాండ్‌ను అధిగమించింది. ఈ సిరీస్‌లో చివరి టెస్ట్ ఇంకా మిగిలి ఉంది. ఇది జులై 31 నుంచి ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లో శుభమన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 11 పరుగులు చేస్తే చాలు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా అతను రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుతో ఉంది. గవాస్కర్ 1978-79లో ఒక సిరీస్‌లో 732 పరుగులు సాధించారు. గిల్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో మొత్తం 722 పరుగులు చేశాడు. చివరి టెస్ట్‌లో ఈ 11 పరుగులు సాధించి గవాస్కర్ రికార్డును బద్దలు కొడతాడా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం



జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్దేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు.దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది.ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్‌యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్‌బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది, ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు 41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు 29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం."టై-బ్రేక్‌లో, ఆట ఏ వైపుకైనా వెళ్లి ఉండవచ్చు, ఎందుకంటే ఇద్దరూ మంచి ఆటగాళ్లు, చాలా అలసిపోయారు. ఎవరైనా కుప్పకూలి తప్పులు చేసే అవకాశం ఉందని రమేష్ వ్యాఖ్యానించారు. "కాబట్టి దివ్య తన ఆలోచనలను అదుపులో ఉంచుకుని, చివరి తప్పు చేయకపోవడం చాలా మంచి విషయం. అటువంటి పెద్ద టోర్నమెంట్‌లో, కీలకమైన ఆటలో ఇది చాలా ముఖ్యం." అని పేర్కొన్నారు. ఆమె విజయం భారత చెస్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు అని కోచ్ రమేష్ స్పష్టం చేశారు.ఇంతకు ముందు కేవలం ముగ్గురు భారతీయ మహిళలు మాత్రమే గ్రాండ్ మాస్టర్ టైటిల్ ను సాధించారని.. ఇప్పుడు ఒక టీనేజర్ ఈ ఘనతను సాధించిందని కోచ్ రమేష్ వెల్లడించారు.

# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి




పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని –క్లైమాక్స్ పూర్తయినట్లు– తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.




## సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ–జర్‌ను టీ–మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## వార్నర్‌కు బాహుబలి కిరీటం





డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷–టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.

### పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో పొంగిపోయిన

## బాలీవుడ్ నటి కంగన రనౌత్

**'ఎమర్జెన్సీ'లో నటించిన కంగనను స్ట్రాంగర్ నటిగా పేర్కొన్న పవన్**






ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన తాజా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. సాధారణంగా ప్రమోషన్లకు దూరంగా ఉండే పవన్, రాజకీయాల్లోకి వచ్చాక విడుదలైన తొలి సినిమా కావడంతో తన వ్యూహాన్ని మార్చుకున్నారు. 'హాటర్‌ఫ్లై' యూట్యూబ్ చానల్‌లో జరిగిన రాపిడ్ ఫైర్ రౌండ్‌లో పవన్ తన ఆదర్శ సహనటిగా ప్రియాంక చోప్రా లేదా కరీనా కపూర్‌ల కంటే బాలీవుడ్ క్వీన్ కంగన రనౌత్‌ను ఎంచుకున్నారు. ఈ ఎంపికపై మండీ ఎంపీ కంగన రనౌత్ స్పందిస్తూ పవన్ తనను 'స్ట్రాంగర్' నటిగా పేర్కొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## మత్స్య కన్యగా ఫరియా అబ్దుల్లా..

**చీరలో చిలిపితనం!**



టాలీవుడ్‌కి జాతిరత్నాలు వంటి బ్లాక్‌బస్టర్ మూవీ ద్వారా పరిచయమైన ఫరియా అబ్దుల్లా, మొదటి సినిమా నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందర్నీ ఆకట్టుకుంది. కేవలం హాస్య భరిత పాత్రలకే కాదు, ఫ్యాషన్, గ్లామర్ విభాగాల్లోనూ ఆమె తనదైన స్టయిల్‌తో చూపిస్తోంది. తాజాగా ఫరియా షేర్ చేసిన చీరలోని గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ట్రాన్స్‌పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. "మత్స్యకన్య వైబ్స్" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కు తగ్గట్టే, ఆమె ఈ లుక్‌లో ఒక అందమైన జలకన్యలా మెరిసిపోతోంది. చీరతోపాటు స్లీవ్‌లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్‌ని మరింత హైలైట్ చేశాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన పోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. ఫరియా అబ్దుల్లా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు పొందినప్పటికీ, ఆ తర్వాత మళ్లీ అదే స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్, మరియు కమెడియన్ టైమింగ్ కారణంగా ప్రేక్షకుల్లో ఓ స్థిరమైన క్రేజ్‌ను నిలుపుకుంటోంది. ఇటీవల కొన్ని ఓటీటీ ప్రాజెక్టుల్లోనూ కనిపించిన ఫరియా, కథల ఎంపికలో తనదైన దృష్టిని చూపుతోంది. ఫరియా కెరీర్‌కి ఈ ఫోటోషూట్స్ ఓ వెరైటీ అద్దం లాగా మారుతున్నాయి. గ్లామరస్ లుక్స్‌తో పాటు ట్రెడిషనల్ డ్రెస్‌లలోనూ ఆమె కనిపిస్తూ, తనలోని గ్లామర్‌కి కొత్తగా నిర్వచనం ఇస్తోంది. ఒక క్రేజీ సీక్వెల్ లో నటిస్తుందన్న వార్తలు ఇప్పటికే బజ్ క్రియేట్ చేస్తున్నాయి. దానికి తోడు ఈ లుక్‌తో ఆమె ట్రెండ్ సెట్ చేయడం ఫ్యాషన్ వర్గాల్లో హైలైట్ అవుతోంది. చూస్తుంటే త్వరలోనే ఈ మత్స్యకన్య ముందు మరిన్ని అవకాశాలు క్యూ కట్టడం ఖాయమే.


## విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷–లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు– తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు– బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.


## మహావతార్ నరసింహ అద్భుతం

**చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్**



ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

## 'రాజాసాబ్' నుంచి సంజయ్ దత్ లుక్ విడుదల



రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాజాసాబ్'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే గ్లింప్స్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ లుక్ ఒకటి తాజాగా విడుదల చేశారు.ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'రాజాసాబ్' నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై హైప్ క్రియేట్ చేసేలా ఉంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజయ్ దత్ పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చూస్తుంటే అర్థమవుతోంది.కాగా, ఈ మూవీలో డార్లింగ్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656